# యేసు అనుచరులు

తెలుగు మాసపత్రిక

# YESU ANUCHARULU

Telugu Monthly


| హైదరాబాద్ | సంపుటి : 25 | సంచిక : 09 | ఆగష్టు -సెప్టెంబర్ : 2024 | పేజీలు : 32 | వెల : 10/- |
|---|---|---|---|---|---|
| HYDERABAD | VOLUME : 25 | ISSUE : 09 | August-September: 2024 | PAGES : 32 | PRICE : 10/- |




# టి.వి. క్లబ్ భాగస్వాములు

## వీరి కొరకు ప్రార్థిస్తున్నాము



రిత్విక్ రాయ్
నెల్లూరు



కె జోహ మార్నెటే
బెంగళూర్



కె. రఘు
కొండాయపాలెం



కె. మోహన్ రాజు
కొండాయపాలెం




కె రవి
కొండాయపాలెం



యన్. శ్రేష్ట మెనోరా
కడప



ఫ్రాన్సీస్
ఆదిలాబాద్



యన్. ఐజక్ మనోహర్
హనుమకొండ



మహిమ కీర్తి
వరంగల్



అత్తున్నృతి
అనంతపురం



అర్పన
అనంతపురం



అర్జీత్
అనంతపురం



పి. ప్రణీత్
నడిపల్లి



పి. విన్సిపూజిత
నడిపల్లి



సిహెచ్. భవ్య
సామర్ల కోట



యం.ఎస్.డి. కృపాకార్
సామర్ల కోట

**మీ బిడ్డలను కూడా టి.వి. క్లబ్ లో చేర్పించండి**

# యేసు అనుచరులు

సంచిక: 09 ఆగష్టు -సెప్టెంబర్ : 2024 సంపుటి: 25



1. సంపాదకీయం
2. "ఎఫెసీ పత్రిక ధ్యానాంశాలు"
 - సహో. యం.సి. న్యూటన్‌బాబు
3. యెఫ్తా కుమార్తె
 - సహో. పూడి జోసఫ్ జయబాబు
4. యెహెజ్కేలు పొందుకున్న యెహోవా ప్రభావ స్వరూప దర్శనం
 - శ్రీమతి మెంటే దయారాజగిరి
5. పవిత్రత
 - శ్రీమతి బి. విమలారెడ్డి
6. ఏరుకొన్న పలిగె
 - సహో. కె.పి. సుగుణాకర్


## ఆత్మసాక్ష్యం

క్రీస్తు యేసు పరిశుద్ధ నామాన్ని బట్టి మీ అందరికీ నా వందనాలు, నేను దేవుని సేవలో బలమైన పాత్రగా వాడబడుతూ ఉన్నాను నేను జోషి అన్నగారి గురించి ఒక చిన్ని సాక్ష్యం పంచుకోవాలని ప్రేరేపన కలిగింది. నేను జోషి అన్నగారి సువార్త పరిచర్య ద్వారా ఎంతగానో ఆత్మీయంగా బలపడ్డాను. దేవుడు ఇచ్చిన ఒక గొప్ప అవకాశం నేను, జోషి అన్న గారు, అనేక సువార్త పరిచర్యలలో అనేక వేదికలు పంచుకున్నాము. జోషి అన్నగారి సువార్త పరిచర్య, నాకు బహు బలంగా నచ్చేది ఎన్నడూ కూడా దేవుని సువార్త ప్రకటించేటప్పుడు ఇతర సేవకులతో సిద్ధాంతాల పరంగా వారికి కొన్ని బేదభిప్రాయాలు ఉన్నప్పటికీ ఇతర సేవకుల్ని ఎన్నడూ కూడా దుర్భాషలాడే వారు కాదు ఎన్నడూ కూడా వారిని కించపరిచి మాట్లాడేవారు కాదు వారు ఎప్పుడు కూడా సద్వినియోగం చేసి వాక్యం ఏది చెపుతుందో అది బలంగా చెప్పేవారు. కాని ఇతర వ్యక్తులను కించపరచాలి, ఇతర వ్యక్తి తప్పు చెబుతున్నాడు అని చెప్పి వారిని వారు, హెచ్చించుకోవడం అనేది ఎన్నడూ చేసేవారు కాదు. ఆ స్వభావం నాకెంతగానో నచ్చేది దేవుని వాక్యం ఏమి చెబుతుంది అనేది వారు బలంగా చెప్పేవారు. తప్పుడు బోధలు వచ్చాయని ఎన్నడూ కూడా ఎవరు పేర్లు తీసుకొని కాని ఫలానా వారు ఇలా ఫలానా వారు అలా అని కూడా వారు చెప్పేవారు కాదు. వారు దేవుని వాక్యం ఉన్నది ఉన్నట్టుగా వాక్యాన్ని చెప్పి అనేకులను ఆత్మీయంగా బలపరచడంతోపాటు నన్ను కూడా ఆత్మీయంగా బలపరిచారు ఈరోజు నేను ఇంత బలంగా సువార్త చేయగలుగుతున్నాను అంటే **దేవాతి దేవుడు** తర్వాత దేవుడు ఏర్పాటు చేసిన జోషి అన్న గారి లాంటి వారి పరిచర్య జీవితము నన్ను ఎంతగానో ప్రేరేపించాయి. ఈరోజు వారి కుమారులను చూసినప్పుడు ఎంతో సంతోషం కలుగుతుంది వారు కూడా సువార్త పరిచర్యని నమ్మకంగా ఉన్నది ఉన్నట్టుగా బోధించి ఎన్నడూ కూడా ఒకరిని విమర్శించి మాకే వాక్య జ్ఞానం తెలుసు అనే విధంగా వారు ఎన్నడూ కూడా ప్రవర్తించకుండా వాక్యాన్ని బలంగా బోధించడం మరియు జీవించడం నేను చూచినపుడు మరియు విన్నప్పుడు ఎంతో సంతోషం కలుగుతుంది. ఈ రోజుల్లో జోషి అన్న గారి లాంటి బోధకులు చాలా అరుదుగా కనపడుతున్నారు కాబట్టి ఎన్నడూ కూడా క్రైస్తవులు క్రైస్తవులను కించపరిచి మాట్లాడే దానికంటే వాక్యం ఏది చెబుతుంది అనేది బలంగా చెప్పి సద్వినియోగం చేసుకొని దేవుడు నామానికి మహిమ తెచ్చే విధంగా మనం జీవిద్దాం ఎవరు గొప్ప ఎవరికీ ఎంత జ్ఞానం ఉంది అని ప్రదర్శించుకొనే దానికంటే దేవుడు ఎంత గొప్పవారు అనేది తెలుసుకొని ఆత్మీయ అనుభవంలోకి మనందరం నడిపింపబడుదాం దేవుడు ఈ చిన్ని సాక్షాన్ని దీవించి ఆశీర్వదించును గాక ఆమెన్

**గమనిక:** చిన్న మార్పును గమనించవలసిందిగా కోరుతున్నాము మీరు ఇప్పటినుండి ప్రేయర్ రిక్వెస్ట్‌లు MO'S, DD Cheques ద్వారా ఈ చిరునామాకి సంప్రదించగలరు.


**యేసు అనుచరులు**

New Address: H.No. 1-4-971, 972, 972/1,
Flat No. G-3, Partani Towers, Golkonda X Roads
Musheerabad, Hyderabad - 20.

98480 38767, 27671500, 98488 76666

98488 76666


Name : **JESUS FOLLOWERS MINISTRIES**
Bank : **UNION BANK**
Branch : Bakaram, Hyderabad.
A/c No. : **003210011900762**
IFSC No : **UBIN0800325**

# సంపాదకీయం...



క్రీస్తు యేసు పరిశుద్ధ నామాన్ని బట్టి, మనల్ని ప్రత్యేక పరుచుకొని మన కొరకు ప్రాణాన్ని అర్పించి, మన జీవితాల్లో ఒక నిత్య నిరీక్షణ అనుగ్రహించిన అతి పరిశుద్ధుడు, అతి ప్రేమ కలిగిన జీవముగల యేసు అతిపరిశుద్ధమైన నామాన్ని బట్టి మీ అందరికీ శుభాశీస్సులు

ఎలా ఉన్నారు? బాగున్నారా? ఈరోజుల్లో వాతావరణము చాలా మారిపోయినది ఈ వాతావరణాన్ని బట్టి అనేక కుటుంబాలలో నిమోనియ జ్వరాలు ధగ్గులు, సీరియస్ కండిషన్స్‌లలో ఉండి భాదపడుతున్నారు అమ్మ బాబు మీ ఆరోగ్యాలు చాలా జాగ్రత్త, మన ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యము చేసి తర్వాత ప్రార్థించండి, అని కోరితే ఏమి లాభం చేయి దాటిపోయిన పరిస్థితులు ఉన్నప్పుడు దేవుడు ఇలా చేశారు అలా చేశారు అని చెప్పి నిందలు వేయడము లేక, ఈ పాస్టర్ గారు, ఆ పాస్టర్ గారు దగ్గరికి వెళ్లి స్వస్థతలు చేపించుకోవడానికి ప్రయత్నిస్తే ఏమి లాభము, ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేవుని యందు విశ్వాసముగా ఉండి విశ్వాసముతో ప్రార్ధన చేసుకోండి అనారోగ్యంలో ఆరోగ్యము ఇచ్చే దేవుడు మీ తోడై ఉన్నారు అనేది మనము గ్రహించాలి. మనము ఫలానా స్వస్థత వరము కలిగిన వారి దగ్గరికి వెళ్లి స్వస్థత కలగనప్పుడు వాళ్లు ఇలాంటివారు, అలాంటివారు, మోసపోయాము అని చెప్పి విమర్శిస్తాము మనము ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకోవాల్సింది, క్రీస్తుయందు విశ్వాసమే మనల్ని స్వస్థపరుస్తుంది ఆ విశ్వాసంలో యేసు ప్రభువు మీ తోడై ఉన్నారు, మీ కాపర్ల ప్రార్ధన మరియు మీ కుటుంబ సభ్యుల ప్రార్థనలు మీ తోడు ఉన్నాయి అని మరువకండి, అట్టి కృప కలిగిన దేవుడు మీ అందరికీ మంచి ఆరోగ్యాలు అనుగ్రహించి దీవించును గాక ఆమెన్

ఎక్కడ చూసినా క్రైస్తవ్యమును విమర్శించే పరిస్థితులు ఉన్నాయి, ఎవరు క్రైస్తవుల్ని విమర్శిస్తున్నారో ఆలోచించండి **సాటి క్రైస్తవుడే.** ఇంత భయంకరమైన పరిస్థితి క్రైస్తవ్యంలో రావడం గమనర్హం **"నిన్ను వలే నీ పొరుగు వారిని ప్రేమించండి"** అని చెప్పిన యేసుప్రభు వారి మాటని ఎందుకు మనుషులుగా మనము మర్చిపోతున్నాము. ఒకసారి ఆలోచించండి? ఈ రోజుల్లో గమనిస్తే క్రీస్తు గురించి ఎక్కువగా చర్చించడము సంఘాల్లో కంటే సోషల్ మీడియాలో ఎక్కువైపోయింది ఎందుకని ఎప్పుడైనా మనము ఆలోచించామా? ప్రతి ఒక్క సేవకుడు గమనించవలసింది, అర్థము చేసుకోవాల్సింది, మనము బోధించేది, మనము చేసేది, వాక్యపు వెలుగులో గమనించి వాక్యానుసారంగా మనము బోధిస్తున్నామా? చేస్తున్నామా? అనేది ఆలోచించాలి.

మనకి నచ్చినట్టు మనము బోధించేసి మనకి నచ్చినట్టు మనము చేసేసి, పరిశుద్ధత్మను కలిగిన వారము మేము, అందుకే ఇలా బోధిస్తున్నాము, ఇలా చేస్తున్నాము అనడము సరైనది కాదు.

**అందోళన ఎప్పుడు మొలకెత్తుతుందో విశ్వాసం అప్పడే వాడిపోతుంది.**

**దేవుని యొక్క ఆత్మ వరాలు తప్పనిసరిగా ఉన్నాయి. దేవుని ఇష్టం ఎవరికీ ఎలాంటి వరాలతో దీవించాలి అనేది**. కానీ ఈ రోజుల్లో మనము చేసే బోధలు మనము చేసే పనులు క్రీస్తుని అభాసుపాలు చేసే విధంగా ఉన్నాయి. క్రైస్తవులు కూడా స్వస్థత ఆశీర్వాదాలు ఎక్కడైతే జరుగుతాయో, ఏక్కడైతే పొందుకుంటామో అక్కడకే వెళ్తున్నారు, అలాంటివారినే నమ్ముతున్నారు మనము నమ్మవలసింది మనము వెంబడించవలసింది క్రీస్తు యేసుని తప్ప ఎవ్వరిని కాదు, ప్రతి సేవకుడు ఒక సాధనము లేక ఒక పాత్ర ప్రతి కార్యము చేసేది దేవుడే. ఏది కూడా మనము వాక్యానికి విరుద్ధంగా బోధించకూడదు వాక్యానికి వ్యతిరేకంగా పనులు చేయకూడదు. ఫలానా బోధలు చేసి ఫలానా పనులు చేసి మేము అభిషేకింపబడ్డాము, ఆత్మవరము కలిగినవారము మాలో ఉన్న అభిషేకాన్ని బట్టి ఇతరులకు ఇస్తాము వారిని స్వస్థ పరుస్తాము, వారు కష్టాలు తీరిపోతాయి అని అనడము ఎంతో చింతించవలసిన విషయము.

**మనము ధ్యానించబోయేది:**

**అభిషేకము అనగా ? అభిషేకము ఇతరులకి ఇచ్చేదా ? వస్తువులోకి, పండ్లలోకి పంపించవచ్చా? పంపించగలమా? ఈ ప్రశ్నలకు జవాబు మనం తెలుసుకుందాం.**

**అభిషేకము:**

అనగ పరిశుద్ధమైన మరియు పవిత్రమైన ఉద్దేశము కోసము ఉపయోగించడము అభిషేకము అనగ హై వోల్టేజ్ తోనున్న వైర్ ని ముట్టుకుంటే ఏ విధంగా ఉంటుందో లేక ఏదో బలమైన ఎనర్జీ మనలోకి వచ్చేసింది అన్నట్టు, అది కూడా కేవలము చేతులు తలపై పెట్టడము లేక చేతి వేళ్ళు తలపై పెట్టడము బట్టి స్వస్థత కలిగి, శారీరకంగా, మానసికంగా ఆశీర్వాదాలు పొందే విధంగా జరిగేది కాదు. అభిశక్తులను ముట్టుకోవడం బట్టి మనలో అభిషేకము వచ్చింది అనడము వాక్య విరుద్ధము.

అభిషేకానికి తైలము వాడతారు, ఎందుకో తెలుసా?

**1. యాజకున్ని అభిషేకించడానికి (నిర్గమ 29:7)**

**2. రాజులని అభిషేకించడానికి I సమూయేలు (16:13) II సమూయేలు (2:40)**

**3. వస్తువులని పవిత్రపరచడానికి (ద్వితీ 30:20)**

**4. ప్రవక్తలను అభిషేకించడానికి I రాజుల (19:16), I దినవృత్తాంతములు (16:22)**

**అభిషేకము గురించి లోతుగా తెలుసుకుందాము:**

1. అభిషేకము అనే మాటను ఆతిథ్యానికి గుర్తుగా యూదులు వాడేవారు ఈ మాట యేసుప్రభు వారు స్వతహాగా అన్నమాట. లూకా (7:38 నుండి 46)

2. అభిషేకము అనే మాటను వైద్య పరంగా కూడా వాడేవారు. మార్కు (6:13) కీర్తనలు (104:15)

3. అభిషేకము అనే మాట కొన్ని సార్లు చనిపోయిన వారిని అభిషేకించాము అనేవారు. మార్కు (14:8) పాత నిబంధనలో మనము గమనిస్తే, కీర్తనలు (45:7)వచనము ప్రకారము ఆనంద

తైలము అని సంబోధించారు. ఇదే మాట హెబ్రీ 1:9 వచనం ప్రకారము కూడా అనబడింది. మనము దానియేలు 9:25,26 వచనాలు గమనిస్తే వాగ్దానం చేసిన రక్షకుడునీ అభిషిక్తుడు అని రెండు మార్లు అనబడింది. పాత నిబంధనలో మనము గమనిస్తే అభిషేకాన్ని శరీరక వేడుకగా జరిపేవారు అది కూడా ఒక ప్రత్యేకమైన పని కోసం ఒక ప్రత్యేకమైన వ్యక్తిని ఏర్పాటు చేసి అభిషేకించేవారు. **ఆ వ్యక్తిని దేవుడు పరిశుద్ధత్మ ద్వారా దీవించేవారు** (I **సమూయేలు 16:23**) వచనంలో మనం గమనిస్తే ఈ విషయం మనకు తెలుస్తుంది.

అభిషేకము అనే దాంట్లో ఉన్న ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను బట్టి ప్రతి ఒక్కరూ అభిషేకము అనేది కేవలం ఆధ్యాత్మిక దృష్టిలోనే వాడుతున్నారు

అభిషేకము అనే మాటకి అర్థం గమనిస్తే తండ్రి అయిన దేవుడు పరిశుద్ధాత్ముడు ద్వారా ఒక వ్యక్తిని ప్రత్యేక పని కొరకు ఏర్పాటు చేసి ప్రత్యేకమైన దేవుని పని కొరకు వాడబడడానికి అభిషేకించేవారు **(యెషయా 61:1)** వచనం మరియు **(అపోస్తలుల 10:38)** వచనముల ప్రకారము నూతన నిబంధనలు మనం గమనిస్తే (II **కొరింథీ (1:21, 22)** వ వచనములు గమనిస్తే పరిశుద్ధాత్ముని కలిగిన వారందరూ అభిశక్తులే

**అభిషేకం అనేది సార్వభౌముని యొక్క క్రియ ఎవరైనా అభిషేకింపబడాలి అని అంటే దేవుడే అభిషేకించాలి మనుషులు మనుషులని అభిషేకించలేరు!**

పరిశుద్ధాత్మకు మూలం తండ్రి అయిన దేవుడు, క్రీస్తు యందు రక్షణ పొందడం ద్వారా మనము పొందుకునేది పరిశుద్ధాత్మను

(Holy spirit) → (Source) God the Father
(Means) Salvation through Jesus Christ
(We get) Holy Spirit

**విశ్వాసులు పరిశుద్ధాత్మ ద్వారా అభిషేకింపబడుతారు, పరిశుద్ధాత్మను ఇతరులకి ట్రాన్స్ఫర్ చేసేది కాదు ఇటునుంచి అటు బదిలీ చేయగలిగినది కాదు.**

ఇంకొక ప్రాముఖ్యమైన విషయం పరిశుద్ధాత్ముడినీ దశలవారీగా పొందుకోము, ఎప్పుడైతే మనము పశ్చాతాపబడి రక్షణ పొంది బాప్తీస్మము తీసుకుంటామో అందరూ సమానంగా పరిపూర్ణంగా పరిశుద్ధాత్ముడుతో దీవించబడతాము.

పవిత్రమైన అభిషేకము (sacred annointing) (ఈరోజుల్లో పవిత్రమైన అభిషేకాన్ని తైలాభిషేకమని అంటారు) నూనెతో చేసే అభిషేకాన్ని హెబ్రీ భాషలో (maschach) అని అంటారు (maschach) అనే మాటను పవిత్రమైన ఉద్దేశము కొరకు లేక పవిత్రము కానీ ఉద్దేశము కొరకు కూడా ఈ మాట వాడుతారు

పవిత్రమైన ఉద్దేశం కొరకు వాడినప్పుడు ఒక వ్యక్తి లేకపోతే ఒక వస్తువుని నూనెతోని అభిషేకిస్తారు అభిషేకానికి ఉన్న అర్థం పవిత్రమైనది, అంకితం చేయబడినది. **(లేవీ16:32)**

మనం నూనె ద్వారా అభిషేకింపబడ్డాము **(తైలాభిషేకం)** అని అంటే పరిశుద్ధాత్మను కూడా మనం పొందుకుంటాము **(1 సమూయేలు 16:13)**

**ఓటమిలా కనిపించిన పరిస్థితుల్లో దేవుడు ఘన విజయాలనిస్తాడు.**

ధర్మశాస్త్ర పరంగా (mosaic law)–అభిషేకానికి వాడబడేది కేవలం ఒలీవనే కాదు మనము గాని **(నిర్గమ 30:22,33)** వచనం ప్రకారము గమనిస్తే కేవలం యాజకుని మరియు పవిత్రమైన వస్తువుల్ని నూనెతో అభిషేకించాలి నూనెతో అభిషేకము పాత నిబంధనలో ఎక్కువగా వాడేవారు కానీ కొత్త నిబంధనకి వచ్చేవరకు ప్రతి విశ్వాసి రక్షణ పొందాక పరిశుద్ధాత్ముడు ద్వారా అభిషేకింపబడతారు **(1 యోహాను 2:20 నుండి 27)**

కొత్త నిబంధనలో గ్రీకు భాషలో అభిషేకాన్ని chrio అని అంటారు అనగా తలపై నూనెతో రాసి ఒక పవిత్రమైన పని కొరకు లేక మతపరమైన సేవ కొరకు అభిషేకింపబడడం యేసుప్రభువు వారు ఆరోహణమయ్యాక మనకిచ్చిన గొప్ప బహుమానం పరిశుద్ధాత్మ **(యోహాను సువార్త 14:16)**

**ప్రతి క్రైస్తవుడు రక్షణ పొందాక అభిషేకింపబడతారు మరియు ఒక ప్రత్యేకమైన ఉద్దేశం కొరకు ఎంచుకోబడతారు ఇది గమనించాలి (1 యోహాను 2:20) కానీ ఈ రోజుల్లో మనం గమనిస్తే అభిషేకము అనగానే ఎక్కడలేని శక్తి మనలో వచ్చేసిందని లేక పరిశుద్ధాత్మని వెంటనే అనుభవించేస్తున్నాము అని చెప్తూ ఉంటారు ఇది ఎక్కడ కూడా బైబిల్ గ్రంథంలో అలా సంబోధించబడలేదు అభిషేకము అనగా దేవుని శక్తి మనలో వచ్చేసి అద్భుత కార్యాలు చేయడం కాదు అభిషేకము అనగా దేవుని యొక్క క్రియ ఒక ఉద్దేశ్యము కొరకు మనల్ని మనం అంకితం చేయబడి దేవుని కొరకు జీవించడం అనేది మనం గమనించాలి కానీ సాతానుడు మన జీవితాల్లో క్షణాలలో ఆత్మీయంగా వ్యక్తిగతంగా కలిగిన అనుభవాన్ని బట్టి ఎవరో ముట్టుకోవడాన్ని బట్టి ఎవరో టచ్ అనడాన్ని బట్టి మనం పరిశుద్ధాత్మను పొందుకున్నాము అనే విధంగా నమ్మేటట్టు చేస్తుంటాడు మీరు ఎప్పుడైనా గమనించండి సాతనుడు మన మనోభావాలను దెబ్బతీసే విధంగా మనోభావాలు అనుగుణంగా నడుచుకునే విధంగా మనల్ని నడిపిస్తుంటాడు.**

**అప్పుడు ఏది సత్యము అనేది తెలుసుకోవడం చాలా కష్టం అవుతుంది. ఇలా క్షణాలలో ఎదురయ్యే అనుభవాన్ని బట్టి కలిగిన ఫలితాలను బట్టి మనము అభిషేకింపబడ్డాము అని అనుకోవడం గొప్ప అపార్థం ఎప్పుడైనా మన జీవితాల్లో వివేచన జ్ఞానం కలిగి జీవించాలి వివేచన అనేది ఎంపిక చేసుకునేది కాదు యేసుప్రభువుని తెలుసుకున్నాము రక్షణ పొందాము అంటే ఎల్లప్పుడు వివేచన జ్ఞానం కలిగి మనం జీవించాలి.**

పాత నిబంధన పరంగా గమనిస్తే **(నిర్గమ 30:33)** వచనం కేవలం యాజకుడే తైలాభిషేకం చేయాలి. ఇంకెవరైనా ప్రయత్నిస్తే వారిని కొట్టివేయ మని ఆదేశం ఉంది.

నూనె హెబ్రీ భాషలో (mekudesh lacha) అని అంటారు దీనికొక ఉదాహరణ మనము గమనిస్తే ఏలియా గారు ఏలిషా గారిని నూనెతో అభిషేకించలేదు **(II రాజుల 2:9,10)** వచనం ఇక్కడ ఏలియా గారు ఎలిషా గారితో **నీవు నన్ను చూస్తే అనే మాట అనబడింది** అనగా దీని అర్థము ఎలీషా గారికి ఆత్మలో రెండుపాళ్ళు కలుగుతుంది అని కాదు, పరిశుద్ధ గ్రంథం బైబిల్లో ఎక్కడ కూడా రెండింతల అభిషేకం అని మూడింతలు అని ఎక్కడ అనబడలేదు రాయబడలేదు అభిషేకం ఈ వచనల పరంగా మీరు గమనిస్తే ఏలియా గారు ఎలీషా గారిని తన జేష్ఠ ఆత్మీయ కుమారుడుగా గుర్తించాలని కోరుకుంటున్నారు అని బైబిల్ జ్ఞానులు అనే మాట అనగా **(ద్వితీ 21:17)** లో ఉన్న అర్థం మీకు తెలుస్తుంది ఎలీషా గారు కోరుకున్నది ఏలియా గారి పరిచర్యలో మరియు దేవుడు ఏలియా

గారికి ఇచ్చిన ఆత్మవరాల పరంగా ఎలీషా గారిని జేష్ఠఆత్మీయ కుమారుడుగా గుర్తించి దీవింపబడాలని వారు కోరుకున్నది అందుకే ఏలియా గారు అన్నమాట నీవు చూస్తే అని అన్నారు. ఏలియా గారి ఆత్మీయ జీవిత పరంగా ఏలియా గారిని చూడగలిగారు కాబట్టే దేవుని ఆత్మ ద్వారా వారు దీవింపబడ్డారు. **అభిషేకము అనేది ఒకప్పుడు వచ్చి తర్వాత వెళ్ళిపోయి మళ్ళీ అవసరాన్ని బట్టి వచ్చి మళ్లీ వెళ్ళిపోయేది అభిషేకము కాదు ఈరోజుల్లో ఈ విధంగా మనము చూస్తున్నాం అభిషేకాన్ని ఇతరులపై ట్రాన్స్ఫర్ చేసి వారు అభిషేకింపబడి, పరిశుద్ధాత్మ ద్వారా దీవింపబడి స్టేజి దిగాక మళ్ళీ వారు యధావిధి జీవితాన్ని జీవించడం మనము గమనిస్తూ ఉన్నాము ఇది ఎంతో భాదకరం బ్రదర్ అభిషేకము చేతులు పెట్టి చేస్తారు కదా! చేతులు పెట్టగానే అనేకులు మేము ఏదో శక్తిని అనుభవిస్తున్నాము అని అంటారు కదా! మరి అది ఏంటి అని మీరు అడగవచ్చు.**

చేతులు పెట్టి ప్రార్ధన చేయడానికి రెండు అర్ధాలు ఉన్నాయి ఒకటి మంచి ఒకటి చెడు పాత నిబంధనలో గమనిస్తే చేతులు పెట్టడం అనేది హాని చేయడానికి అని రాయబడింది. **(నిర్గమ 7:4) (లేవీ 1:4)** ప్రకారము ఇంకా ప్రాముఖ్యంగా మనం గమనిస్తే ఈ చేతులు పెట్టబడే సందర్భం **(లేవి 16:21)** అప్పుడు అహరోను సజీవమైన ఆ మేక తలమీద తన రెండు చేతులు ఉంచి, ఇశ్రాయేలీయుల పాపములన్నియు, అనగా వారి దోషములన్నియు వారి అతిక్రమములన్నియు దానిమీద ఒప్పుకొని, ఆ మేక తలమీద వాటిని మోపి, తగిన మనుష్యునిచేత అరణ్యములోనికి దానిని పంపవలెను అని వ్రాయబడింది ఈ విధంగా రెండు చేతులు పెట్టి చేసేవారు.

ఒక ప్రత్యేకమైన విషయాన్ని మనము తెలుసుకుందాము **(హెబ్రీ 6:12)** ప్రకారము వ్రాయబడ్డ మాటలు.

హస్త నిక్షేపణమును ఈ మాటలో ఉన్న అర్ధము అభిషేకము మనము పొందుకున్న ఈ అభిషేకము ఇతరులకి మనుషులుగా మనము ఇవ్వగలమా అనేది ఆధ్యాత్మికంగా పరిశుద్ధ గ్రంథం ద్వారా తెలుసుకుందాము చాలామంది అనే మాట ఒక అభిషేకము కలిగిన వ్యక్తి అభిషేకము లేని వ్యక్తి యందు చేతులు పెట్టి ప్రార్థించగా వారి జీవితాల్లో మళ్లీ ఒక శక్తిని పొందుకుంటారు అని అంటారు, అనగా ఒక ఛార్జ్ అయిన బ్యాటరీ తీసుకొని వెళ్లి చార్జింగ్ లేని బ్యాటరీ కి కనెక్షన్ ఇస్తే ఏ విధంగా చార్జ్ అవుతుందో ఆ విధంగా అని ఈరోజుల్లో మీరు గమనిస్తే చేతులు పెట్టి ప్రార్థించిన, ముట్టుకున్న, టచ్ అని చెప్పి అన్న చాలా మంది గంతులు వేయడము, తిరిగిపోవడము, ఊగిపోవడము, కింద పడిపోయి దొర్లిపోవడము ఇవన్నీ చేస్తుంటారు చూసేవారికి ఏమనిపిస్తుంది అంటే ఏదో శక్తి వారిలోకి వెళ్ళి ఇలా చేస్తున్నారు అని అనుకుంటాం కానీ పరిశుద్ధ గ్రంథం ఏమంటుంది అనగా (అపోస్తుల 13:3) వచనంలో వారు ప్రభువును సేవించుచు ఉపవాసము చేయుచుండగా, పరిశుద్ధాత్మ – "నేను బర్నబాను పౌలును పిలిచిన పనికొరకు వారిని నాకు ప్రత్యేకపరచుడి" అని వారితో చెప్పెను."

**అంతట వారు ఉపవాసము ఉండి ప్రార్ధన చేసి వారి మీద చేతులుంచి వారిని పంపిరి. ఇక్కడ మీరు గమనించండి పరిశుద్ధాత్ముడు చెప్పాక వారు చేతులు పెట్టి ప్రార్థించారు మరొక వచనము గమనిస్తే (గలతీ 2:9) వచనము ఇక్కడ పౌలు గారు అన్నమాట "ద రైట్ హ్యాండ్ అఫ్ ఫెలోషిప్" అని ఇంగ్లీష్ లో**

**మనం లోబడడం మొదలుపెడితే దేవుడు ఆశీర్వదించడం మొదలుపెడతారు.**

**కనబడుతుంది అనగా వారు చేతులు పెట్టి ప్రార్థించింది వారికి ఒక అధికారమివ్వడము లేక ఒక పని చేయడానికి ఆమోదించడము అని అర్థము పౌల్ గారు వారికి దేవుడు ఇచ్చిన ఆత్మ వరములను ఏవి కూడా తిమోతి గారికి ట్రాన్స్ఫర్ చేసినట్టు లేదు కాబట్టి ఆత్మ వరములు అనేవి దేవుని యొక్క బహుమానము అది తండ్రి అయిన దేవుని యొక్క ఇష్టము మరియు చిత్తము ఎవరికి ఆత్మవరాలు ఇచ్చునో అనేది (I కొరింథీ 12:10,11) వ వచనము పరిశుద్ధాత్ముడు ఒక్కడే కానీ బహుమానాలు అనేకమైనవి అని మనకి తెలుస్తాయి (గలతీ 2:9) వచనముపరంగా సమయము ఆసన్నమైంది దేవుని యొక్క పిలుపుని నెరవేర్చడానికి అనే ఉద్దేశ్యం. (అపోస్తుల 13:3) వచనం పరంగా వారు ఆమోదము తెలియజేయడము అనేది మనం గమనించగలము.**

మనము గాని **(సంఖ్యా 11:16 నుండి 19)** వచనము వరకు గమనిస్తే తండ్రి అయిన దేవుడు మోషే గారిపై ఉన్న ఆత్మను **70 పెద్దలపై** దేవుడు ఉంచెను అని అన్నారు, ఇక్కడ గమనిస్తే మోషే గారు వారిపై ఉన్న ఆత్మను **70 పెద్దలపై** ఎక్కడ చేతులు పెట్టి పంపించినట్లు వ్రాయబడలేదు. మీరు ఇంకా కొంచెము లోతుగా గమనిస్తే **(సంఖ్యా 11:26)** వ వచనము పరంగా ఇద్దరు పెద్దలు గుడారము వద్దకు వెళ్లకపోయినా ఆత్మ వారిపై నిలిచి ఉండెను అని రాయబడినది మోషే గారు కోరుకున్న కోరిక **(సంఖ్యా 11:29)** వచనంలో మనకి తెలుస్తుంది అనగా చేతులు పెట్టి ప్రార్థిస్తే నూనె పోసి ప్రార్థిస్తే మనుషుల ద్వారా ఎలాంటి ఆత్మను పొందుకోరు మనుషులైనా వస్తువులైన ఆపిల్ అయినా అరటి పండు ఏదైనా కూడా మనుషులు అభిషేకించేది కాదు ఏది చేయాలన్న దేవుని చిత్తమే. మనుషులు ఇలా చేస్తే మనము మోసపోతున్నామో లేక మోసపోబడుతున్నామో అని మనము గమనించాలి పండ్లను అభిషేకించడం అనేది వాక్య విరుద్ధము.

యెహోషువ గారి జీవితాన్ని గమనిస్తే **(సంఖ్యా 27:18 నుండి 23)** మోషే లాంటి గొప్ప ప్రవక్త చేతులు యెహోషువ గారి పై పెట్టి ప్రార్థించగా యెహోషువ గారు ఏ ఆత్మను పొందుకోలేదు ఎందుకు అనగా **(సంఖ్యా 27:18)** వచనాన్ని మనము గమనిస్తే ముందుగానే ఆత్మను పొందినవాడు అని రాయబడింది. మరి చేతులు ఎందుకు పెట్టారు బ్రదర్ అని మీరు అడగవచ్చు **(సంఖ్యా 27:20)** వచనం ఒకసారి గమనిస్తే ఇశ్రాయేలు ప్రజలు యెహోషువ గారి మాట వినునట్లు మోషే గారు చేతులు పెట్టడాన్ని బట్టి దేవుని యొక్క ఆమోదము యెహోషువ గారి పట్ల తెలియజేయబడినది ఏ ఉద్దేశంతోనైతే చేతులు పెట్టి ప్రార్థించడము జరుగుతుందో **(ద్వితీ 34:9)** వచనము ప్రకారము మీరు గమనించవచ్చు సంఘ పెద్దలను అభిషేకించడంలో **(అపోస్తుల 6:5)** వచనం ప్రకారము ఈ విధంగా అనేకమైనవి మనము పరిశుద్ధ గ్రంథంలో గమనించగలుగుతాము మనుషులు చేతులు పెడితే నీకు అనిపించవచ్చు మనలో ఏదో శక్తి వచ్చిందని ఊగిపోవడము పడిపోవడము, దొర్లిపోవడము, గుండ్రంగా తిరగడము, ఇదంతా వారు మైమర్చిపోయి లేక ట్రాన్స్ లో ఉండి చేసే పనులు తప్ప పరిశుద్ధాత్ముడు యొక్క కార్యాలు కాదు, దేవుడు మనుషులను ఒక పాత్రగా వాడుకుంటారు.

ఎక్కడ కూడా అనుమానము లేదు అందుకే దేవుడు మోషే గారు యెహోషువ తలపై చేతులు పెట్టడము బట్టి దేవుడు ఎంచుకున్నారని ఆమోదం తెలియజేయడము పౌలు గారు

తిమోతి గారు పై చేతులు పెట్టడం ద్వారా దేవుడు యొక్క ఆమోదము మరియు సంఘ పెద్దలపై పెట్టడము ద్వారా దేవుడు ఒక ఆమోదము తెలియజేయపడుతుంది అంతేగాని. వీరిలోంచి వారికి ఏదో శక్తి పంపబడడం అనడం దేవుని యొక్క స్థానము దోచుకోవడం అనేది మనము గ్రహించాలి ఎక్కడ కూడా అనుమానము ఉండకూడదు దేవుడు మనుషులను ఒక పాత్రగా వాడుకుంటారు. ఏ మనిషికి కూడా పరిశుద్ధాత్మ దేవుడుపై నియంత్రణ లేదు అభిషేకము అనేది నేరుగా పరిశుద్ధాత్ముడు ద్వారా కలిగేది.

నేను చెప్పే మాట చేతులు పెట్టి స్వస్థత కొరకు ప్రార్థించడము అనేది మనము చేయవచ్చు కానీ స్వస్థత కలిగించేది దేవుడే క్రీస్తు యేసుని రక్షకునిగా అంగీకరించిన ప్రతి క్రైస్తవుడు అభిషేకింపబడతారు (I **యోహాను 2:20 నుంచి 27**) (II **కొరింథీ 1:21,22**) వచనంలో మనము గమనిస్తే తేటతెల్లంగా తెలుస్తుంది కానీ ఈ రోజుల్లో మనము గమనిస్తే ప్రత్యేక తైలాభిషేకము పరిశుద్ధాత్మను పొందుకోనుడి అనే మాటలు విన్నప్పుడు వారు చెప్పేది ఏంటిది అనగా దేవుని యొక్క ఆలోచనలను వారు తెలుసుకున్నారు కాబట్టి మేము ప్రార్థిస్తే ఏదైనా జరుగుతుంది అనే విధంగా ఈ రోజుల్లో చాలా దుర్బోధలు వచ్చేసాయి అలాంటి వారిని వెంబడించే వారు అనేకమంది ఉన్నారు కానీ అభిషేకింపబడాలి పరిశుద్ధాత్మ దేవుడ్ని పొందుకోవాలి అని అంటే ఆ కార్యము దేవుడు చేసేది ఆ మధ్యవర్తి యేసుప్రభు వారు తప్ప మానవుడు కాదు అని మనం గ్రహించాలి (**మత్తయి 24:5**)లో గమనిస్తే ఎలాంటి రోజుల్లో ఉన్నాము అనేది మనకి తెలుస్తుంది నూతన నిబంధన పరంగా ప్రతి మానవుడు ఎల్లప్పుడూ పరిశుద్ధాత్మ నడిపింపు గల జీవితము మనము కలిగిఉండాలి అంటే ఎప్పుడు మనల్ని మనము దేవుని బిడ్డలుగా వాక్యపు వెలుగులో పరీక్షించుకొని తగ్గించుకొని పరిశుద్ధాత్మ దేవునిచే నడిపింపులో మనము జీవించి ఆయన నియంత్రణలో మనము జీవిస్తే మన విశ్వాసమును బట్టి మన జీవితాల్లో కార్యాలు జరుగుతాయి.

మనము గాని (I **కొరింథీ 12:12 నుండి13**)లో (**రోమా 12**) అధ్యాయము (ఎఫెసీ 4వ అధ్యాయములో మన గమనిస్తే దేవుడు ప్రతి వ్యక్తి జీవితంలో పరిశుద్ధాత్మ దేవుడు ఆయన చిత్తనుసారంగా ప్రతి విశ్వాసికి ఒక బహుమానము, ప్రతి విశ్వాసికి ఒక పిలుపు, ప్రతి విశ్వాసికి ఒక వరము, వారి జీవితాలకు అనుకూలంగా ఇవ్వబడతాయి ఇవన్నీ జరిగేవి ఒకే పరిశుద్ధాత్ముడి ద్వారా కాబట్టి ఏ మనిషి కూడా నేను చేసిన ప్రార్థన వలన లేక నేను ముట్టుకోవడము వలన నేను నూనె పోసి చేసిన ప్రార్థనను బట్టి కార్యము జరిగినది అనడము దేవుడి నామానికి అవమానకరము క్రీస్తు శరీరంలో పాలి బాగాస్తులైన ప్రతి విశ్వాసిని దేవుడు అభిషేకిస్తారు ఆత్మలేని వాడు దేవుడు తెలియనివాడు అని (**రోమా 8:9**) వచనములో రాయబడి నది అనేక బహుమానాలు, అనేక పిలుపులు, కానీ ఒకే పరిశుద్ధాత్మ, దేవుడు ఒకే అభిషేకము, మనము దేవుని యొక్క రాజుల యాజక సమూహంలో సభ్యులమనేది మరువకూడదు. (**మత్తయి 24:23**)లో ప్రత్యేకముగా హెచ్చరించినట్టు ఈరోజు ఇలాంటి పరిస్థితుల్లో మనము ఉన్నాము కాబట్టి ఎన్నడూ వాటిని నమ్మకండి (II **యోహాను 2:26,27**) వచనములో మనము మోసపోయే

పరిస్థితులు ఉంటాయి కానీ మనము ఆత్మీయంగా ఎదగాలి అంటే పౌలు గారు (II **తిమోతి 2:2**) గమనిస్తే మనకి అర్థమవుతుంది ఒకటి బలంగా మనము గుర్తుపెట్టుకోవాలి దేవుని ఎదుట అందరము సమానులము ప్రతి విశ్వాసి జీవితంలో ఒకే పరిశుద్ధాత్మ దేవుడు ఉన్నారు ఆ పరిశుద్ధాత్మ మనలో కేవలము క్రీస్తు ద్వారానే పొందుకోగలుగుతాము. పరిశుద్ధాత్మకు మూలము తండ్రి అయిన దేవుడు ఏ మానవుడు కూడా మధ్యవర్తిత్వము చేయలేడు చేయకూడదు అనేది గమనించాలి. క్రీస్తు కనుమరుగై మనిషి బోధ ఎక్కువగా కనపడ్డప్పుడు మన జీవితంపై దేవుని కంటే మనిషికి ఎక్కువగా అధికారము ఇస్తున్నట్టే అభిషేకాన్ని ఇతరులకి ట్రాన్స్ఫర్ చేయడము అనే విషయము పరిశుద్ధ గ్రంథంలో ఎక్కడ రాయబడలేదు ఎక్కడ కూడా ఆచరించబడలేదు మీరు గమనిస్తే అపోస్తలులు ఎన్నడు కూడా చేతులు పెట్టి ప్రార్థించడానికి త్వరపడలేదు మీరు అడగొచ్చు గారడి సీమోను దగ్గర జరిగిన సన్నివేశము బాప్తీస్మము పొందుకున్నాక కూడా వారు పరిశుద్ధాత్మను పొందుకోలేదు అప్పుడు శిష్యులు ప్రార్థించారు అనగా వారిని ఆమోదిస్తున్నారు వారు యేసు అనుచరులుగా అనేది మనము గమనించాలి చివరిగా మీ కుమారుడిగా మీ తోబుట్టుగా మీ స్నేహితుడిగా మీ కుటుంబంలో ఒక సభ్యుడుగా మీ తోటి విశ్వాసిగా నేను చెప్పే ఒక ప్రాముఖ్యమైన విషయము తప్పుడు బోధల్ని సరిదిద్దడము స్కూల్లో హోంవర్క్ చేసినంత సులభమైనది కాదు అబద్ధాలకు జనకుడైన సాతానుడు మన మనోభావాలను మోసపరిచి మన హృదయాన్ని తప్పుడు బోధల్ని నమ్మేటట్టు చేస్తూ ఉంటాడు.

(II **తిమోతి 4:3,4**) వచనం కాబట్టి ఎప్పుడైతే మన హృదయం వాక్యపు వెలుగులో ప్రతి వాక్యాన్ని పరీక్షించుకొని మన హృదయంలో దాన్ని ఉంచుకుంటే ఆ వాక్యము ఒక ఫిల్టర్ లాగా లేక ఒక మైక్రోస్కోప్ లాగా పనిచేసి మన జీవితాల్లో ఏలాంటి మోసాలకి మనము లొంగిపోకుండా అన్నిటికంటే మోసకరమైన హృదయము ప్రతి దానిని నమ్మకుండా ఉండాలి. అనగా ఇదే అనుకూల సమయము ఇదే రక్షణ దినము మన పాపాల్ని మనము ఒప్పుకుందాము. యేసుప్రభు వారిని సొంత రక్షకునిగా అంగీకరిస్తే ఆత్మ ద్వారా నడిపింపబడి ఎల్లప్పుడూ పరిశుద్ధాత్మ మనకు తోడు ఉండును గాక మనల్ని మనము తగ్గించుకొని దేవుని వాక్యపు వెలుగులో ఎల్లప్పుడు జీవించి పరిశుద్ధాత్మునితో ఎల్లప్పుడు జీవిస్తే నియంత్రణ మన జీవితాలపై ఉండును గాక ఆమెన్ దేవుడు మిమ్మల్ని నిండుగా మెండుగా దీవించి ఆశీర్వదించును గాక ఆమెన్

ఇట్లు
యేసు అనుచరులు


**గమనిక:** పేజి నెం.12 పట్టికలో తెలుపబడిన యేసు అనుచరుల సేవకులు మీ ఇంటిని దర్శించి మీ కొరకు, మీ కుటుంబాల కొరకు ప్రార్థిస్తారు. మీ సహాయ సహకారాలు అందించి, అదరించగలరు. మీరు యేసు అనుచరుల పరిచర్యకు చేయుచున్న సహాయమును బట్టి కృతజ్ఞతలు. మిమ్మును మీ కుటుంబాలను దేవుడు అత్యధికముగా దీవించును గాక.

**విజ్ఞప్తి:** "యేసు అనుచరులకు సహాయపడుచున్న ప్రతివారికి యేసుక్రీస్తు ప్రభువారి పరిశుద్ధ నామములో మా హృదయపూర్వక వందనాలు, మీలో ఎవరిదగ్గరైన **నా కృప నీకు చాలును** (Box) ఉండి మీ గృహమును ఎవరు దర్శించని యెడల మీ కొరకు ప్రార్థించుటకు రానియెడల ఈ క్రింద పేర్కొన్న నెంబర్ కి ఫోన్ చేయండి. లేక 9848038767, 9848876666, 040-27671500, ఫోన్ చేసి పరిచర్యకు సహాయపడండి, సహకరించండి. ఎవరికైన **నా కృప నీకు చాలును** అను (Box) ద్వారా సహాయం చేయాలనుకున్నవారు మమ్మల్ని సంప్రదించగలరు. మిమ్మల్ని మీ కుటుంబాలను దేవుడు సమృద్ధిగా దీవించి, ఆశీర్వదించునుగాక.

## ఆగష్టు -సెప్టెంబర్ నెలలో మీ ఇంటిని దర్శించే "యేసు అనుచరులు"

| సం. పేరు | దర్శించే స్థలాల | పాత సెల్ నెం. | కొత్త సెల్ నెం. |
|---|---|---|---|
| 1. బి.జేమ్స్ | కాకినాడ, సామర్ల కోట, పెద్దపురం | 7660002401 | 9848173018 |
| 2. ఎ.జోసెఫ్‌కుమార్ | రాజమండ్రి, కొవ్వూరు ధవళేశ్వరం, బొబ్బర్లలంక, బొమ్మురు, నిడదవోలు, చాగల్లు, దొమ్మేరు, దిద్దుకూరు, గూటల. | 7660002402 | 9948142336 |
| 3. కె. హరిబాబు | ఏలూరు, చింతలపూడి, తాడేపల్లిగూడెం, రంగాపురం, కామవరపుకోట | 7660002403 | 9949100718 |
| 4. జె.పాల్ | గుంటూరు, మంగళగిరి, బాపట్ల కె.బి.పాలెం, పెదనందిపాడు | 7660002405 | 9704472887 |
| 5. ఎస్. రాజు | గుంటూరు, నర్సరావుపేట, మాచర్ల సత్తెనపల్లి, దాచేపల్లి | 7660002406 | 9948548729 |
| 6 ఎఫ్రాం | తెనాలి, ఒంగోలు, కనిగిరి, మార్కాపురం, చీరాల, చెన్నై | 7660002407 | 9396346490 |
| 7. కె. బాబు | నెల్లూరు, కడప జిల్లాలు, బెంగళూరు | 7660002408 | 9393210606 |
| 8. ఎ.వి. రమణారెడ్డి | కర్నూలు, నంద్యాల పరిసర ప్రాంతాలు | 7660002409 | 9346438027 |
| 9. సంపత్ కుమార్ | కర్నూలు, పంచలింగాల, బి.సంగవరం, నందికొట్కూరు, మహబూబ్ నగర్ | 7660002410 | 9949151335 |
| 10. కె. శామ్యూల్ | అనంతపూర్ జిల్లా, బళ్ళారి, ధర్మవరం | 7660002411 | 9640422365 |
| 11. ఎం. ఉదయ్‌కుమార్ | తిరుపతి, చిత్తూరు పరిసర ప్రాంతాలు | 7660002412 | 9177157971 |
| 12. బి. సుధాకర్ | విజయవాడ, కృష్ణాజిల్లా, పరిసరప్రాంతాలు | 7660002413 | 9491881639 |
| 13. పి.జె.డి. కుమార్ | వరంగల్, హన్మకొండ, కాజిపేట్, పెద్దపల్లి, వంగపహాడ్ | 7660002414 | 9441821807 |
| 14. కె. అనీల్ కుమార్ | జంట నగరాలు | 7660002415 | |
| 15. ఎం. అబ్రహాము | జంట నగరాలు | 7660002416 | |
| 16. ఎన్.ఎస్.చక్రవర్తి | విశాఖపట్నం జిల్లా పరిసర ప్రాంతాలు | 7660002417 | 8106208989 |
| 17. విమలావసంతరావు | హుబ్లీ | | 9945662172 |
| 18. ఆర్. సన్యాసిరావు | శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు | 7093083846 | 8985050835 |

దేవుని విశ్వస్యతలో నిశ్చితంగా ఉండు. ఆయనలో నీవు వర్ధిల్లుతావు.




# "ఎఫెసీ పత్రిక ధ్యానాంశాలు"



సహో.యం.సి. న్యూటన్ బాబ్
నర్సాపురం, 96188 71875

1. అపో 4:33 దైవ కృప అందరి యందు అధికముగా నుండెను.
2. రోమా 5:2 మనము విశ్వాసము వలన ఈ కృపలో ప్రవేశించాము
3. 1పేతురు 5:12 ఈ సత్య కృపలో
4. యోహాను 1:6 కృప వెంబడి కృప
5.రోమా 5:20 నీతి ద్వారా కృపయు మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారాకృప అపరిమితంగా విస్తరించెను
6. రోమా 6:14 మీరు కృపకు గాని ధర్మ శాస్త్రమునకు లోనైనవారు కారు
7. కీర్తన 23:6 బ్రతుకు దినములన్నియు కృపాక్షేమములే నా వెంటవచ్చును
8. 2 కొరింథీ8:9 మీరు మన ప్రభువైన యేసు కృపను ఎరుగుదురు గదా!
9. 2 కొరింథీ 12:9 నా కృప నీకు చాలును
10.ఎఫెసి 2:8 మీరు కృప చేత విశ్వాసము ద్వారానే రక్షించడ్డారు

దేవుడు కృపయై యున్నాడని లేఖనాల లో కన్పిస్తుంది. "సమస్తమైన మనుష్యులకు రక్షణ కరమైన దేవుడు " ( 2:14).

దేవుడు ప్రేమయైయున్నాడు, కృపయై యున్నాడు. అంటే మానవ సృష్టికి ముందు .మానవుని పతనము తర్వాత కూడ దేవుడు ప్రేమయైయున్నాడు. పాపము యొక్క ప్రవేశము తర్వాత దేవుడు కృపతో మానవుని యొద్దకు వచ్చి, పాపము ద్వారా దేవునికి మానవునికి మధ్య ఏర్పడిన అడ్డును తొలగించి మానవుని తిరిగి ఆశీర్వదించాడు. కృప యొక్క మొదటి కార్యమిది. కృప క్రీస్తు లో అవతరించింది. నేడు కృప ఏలుతుంది కృప విస్తరించియుంది.

ఉదాహరణ:- ఒక కుటుంబం వారు ప్రతి క్రిస్మస్ కి ఒకచోట కూడుకుంటారు. ఓ సం.ము పెద్ద కుమారుడైన హెన్రీ ఇంట కూడుకున్నారు. హెన్రీ నాస్తికుడు. తండ్రి సేవకుడు. విందు నిమిత్తమై బల్లపై అనేక పదార్థములు వడ్డించబడ్డాయి. తినడానికి ముందు తండ్రి అక్కడ చేరిన వారితో మనము దేవునికి కృతజ్ఞతా స్తుతులుచెల్లించు కొందాము అందరు లేచి నిలబడండి అన్నాడు. అలా ప్రార్థించాడానికి ముందు

ఆయన నిన్నుశ్రమ నుండి తప్పిస్తారు. లేక భరించే శక్తి నిస్తాడు.

కుమారుడు హెన్రీ లేచి కోపోద్రేకుడై తండ్రితో “నా ఇంట నీవు లేచి అలా ప్రార్దించడానికి వీల్లేదు” దేవునికి వందనాలు చెల్లించనవసరం లేదు. ఇది నా కష్టార్జితం. దేవుడు లేడు, గీవుడు లేడు. నాన్నా నీ దేవునికి 5 నిమిషాలు టైం ఇస్తున్నాను. ఆ దేవుడంటే నన్ను 5 నిమిషా ల్లో చంపమను అని చేతి గడియారం తీసి టేబిల్ మీద పెట్టాడు. కుటుంబం లోని వారందరు నిశ్చేష్టులైయ్యారు. వారందరూ దేవుడు 5 నిమిషాల్లో హెన్రీని చంపడానికి శక్తి గలవాడను కొంటున్నారు. కానీ దేవుడు చంపుతాడా? ఒక నిమిషం అయ్యింది, 2, 3, 4, 5, నిమిషాలు అయిపోయాయి. హెన్రీ బిగ్గరగా, హేళనగా నవ్వుతూ... ఏడీ నీ దేవుడు? వానికి సమయమిచ్చాను వాడుకో లేదు.

అప్పుడు తండ్రి కుమారునితో హెన్రీ నీవు గడియార టేబిల్ మీద పెట్టినప్పటి నుండి నేను నీ కొరకు దేవుణ్ణి వేడు కొంటున్నాను. అంతే కాదు నీవు పుట్టినప్పుడే దేవా ఈ చిన్న వానిని నీ కప్పగించు చన్నానని దేవునితో చెప్పాను. దేవుని వద్ద నుండి నేను తిరిగి నేను తీసుకోలేదు. నా దేవుడు నిన్ను తప్పక రక్షిస్తాడు. నీ కొరకు కన్నీటితో ప్రార్థిస్తున్నాను. విందు విషాదముతో ముగిసింది. ఎవరింటికివారు వెళ్ళిపో యారు కొద్దీ రోజులలోనే తండ్రి చనిపోయాడు. హెన్రీ ఇష్టాను సారం గా జీవించడం ప్రారంభించాడు త్రాగుడు, వ్యభిచారం, నమస్త వ్యసనాలకు బానిసైనాడు. 15 సం॥లు గడిచాయి. ఒక రోజున హెన్రీ చినిగిన పేలికలతో తిరుగుతున్నాడు. చేతిలో చిల్లి గవ్వ లేదు. ఎక్కడో జేబులో ఒక షిల్లింగ్ నాణెము దొరికింది. ఒక గ్లాసు విస్కీ తాగి, ఒక బీరు బాటిల్ పట్టుకొని ఇంటికి వెళ్ళాడు. అంతలో 15 సం॥ల క్రితం క్రిస్మస్ విందు సంగతి గుర్తొచ్చింది. ఆనాడు చేతి నిండా డబ్బు, ఎంతో ఆరోగ్యం, బలం, వుంది. దేవుడు లేడని పర లోకమునకు విరోధముగా ధ్వజ మెత్తాడు. ఏమి వర్ధిల్లాడు? చితికి, క్షీణించి, శిధిలమై పోయాడు. పరలోకం నుండి ఒక గద్దింపు వచ్చింది, పరిశుద్దాత్మ దేవుడు కార్యము చేశాడు. గుండెల్లో గునపం గుచ్చినంత బాధ కలిగింది. వెంటనే హెన్రీ, దేవా..నా ప్రియ తండ్రీ ప్రార్థనలు విన్నావు గదా, నన్ను రక్షించు నాయనా, అని అక్కడే ప్రార్థించాడు.

హెన్రీ ఇంటికి వచ్చాడు భార్య పిల్లని పిలిచాడు. వారిని కూడా మోకరింపచేశాడు. “కృప కొరకై” ఏడ్చి ప్రార్థించాడు. రక్షించ బడ్డాడు. కృప అంటే అది. ఎంత సవాలు చేసినా చివరి వరకు ఓర్చుకొని వెంటాడి రక్షించేది కృప. నేను గాని లేక నీవు గాని అంత శక్తి మంతులమైతే హెన్రీ నీ 5 నిమి షాల్లో చంపి వేసేవాళ్ళం. ఆ పని కృప చేయదు. కృప ఓర్చుకొని రక్షిస్తుంది.

కృప ద్వారానే మనము విశ్వసించాము: అపొ 18:27

కృపను గూర్చినదే సువార్త: అపొ 20:24
కృప ద్వారా నీతిమంతుల మౌతాం: తీతు 3:7
కృప ద్వారానే నిత్యజీవము: ఎఫెసి 1:7
కృప ద్వారానే క్షమాపణ: ఎఫెసి 1:7
కృప ద్వారానే ఆదరణ, నిరీక్షణ: 2 థెస్స 2:16 ?

7. ఆత్మచేత ముద్రించబడుట:" (ఎఫెసి 1:13-14) రక్షించబడడము, ఆత్మచేత ముద్రించబడడము వేరు వేరు కార్యాలైనను వెంట వెంటనే జరిగిపోతాయి. ఆత్మ ప్రవేశము విశ్వాసిలో జరుగుతుంది.

"నూతనహృదయము మీ కిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను, రాతిగుండె మీలోనుండి తీసి వేసి మాంసపు గుండెను మీకిచ్చెదను. నా ఆత్మను మీయందుంచి, నా కట్టడల ననుస రించువారినిగాను నా విధులను గైకొనువారిని గాను మిమ్మునుచేసెదను'' (యెహెజ్కేలు 36:26-27) నూతనహృదయము దేవుని ఆత్మకు నివాసము (1కొరింథీ 3:16 ప్రకటన 3:20) ఆయన మనకు ముద్రవేసి మన హృదయములలో మనకు ఆత్మ అను సంచకరువును అనుగ్రహించి యున్నాడు.(2 కోరింథీ 1:21-22) అంటే మనము పరలోకములో పొంద బోయే ఆస్తికి వారసులము. ముద్ర మధ్యలో రద్దు పరచేది కాదు.

"విమోచనదినమువరకు ఆయనయందు మీరు ముద్రింపబడి యున్నారు"(ఎఫెసి 4:30) "అయితే మీరు పరిశుద్ధునివలన అభిషేకము పొందినవారు గనుక సమస్తమును ఎరుగుదురు"(1 యోహాను 2:20)

"అయితే ఆయనవలన మీరు పొందిన అభిషేకము మీలో నిలుచుచున్నది గనుక అభిషేకము మీకు బోధింపనక్కరలేదు"(1 యోహా ను 2:27) " ఏలయనగా మరల భయపడుట కు మీరు దాస్యపు ఆత్మను పొందలేదుగాని దత్తపుత్రాత్మను పొందితిరి. ఆ ఆత్మ కలిగిన వారమై మనము అబ్బా తండ్రీ అని మొఱ్ఱ పెట్టుచున్నాము"(రోమా 8:16).

**మెమోరికార్డ్**

ప్రియతమ జోషి అన్నగారు వచనం వెంబడి వచనం ధ్యానాలలో పరిశుద్ధ గ్రంథము ఆదికాండము నుండి ప్రకటన గ్రంథము వరకు మెమోరికార్డ్ రూపకంలో సిద్ధముగా నున్నవి కావలసిన వారు సంప్రదించవలసిన మా ఫోన్ నంబర్లు.
9848038767, 9848876666



# యెఫ్తా కుమార్తె



– పూడి జోసఫ్ జయబాబు
రావులపాలెం

**ఉపోద్ఘాతం:** "నీతిమంతుని జ్ఞాపకము చేసికొనుట ఆశీర్వాదకరమగు" నన్న సూక్తి మనకు తెలిసిందే. తనువులు చాలించిన పెద్దలను తలంచుకోవడము తరచు మన కుటుంబాల్లో జరుగుతుంటుంది. జాతి సేవలో అసువులు బాసిన నేతల సంస్మరణార్థము ఏటేటా సభలు, నివాళులు, దానధర్మాలు, సాంస్కృతిక కార్యక్రమాలు.... ఇవన్నీ మనకు కొత్తేమీ కాదు. ఇలాగే ప్రతి సంవత్సరం ఇశ్రాయేలీయుల కుమార్తెలు నాలుగు దినాలు గిలాదు దేశస్థుడైన యెఫ్తా కుమార్తెను ప్రసిద్ధి చేయడము కద్దని న్యాయాధిపతులు 11:40లో పేర్కొనబడింది. ఇంతగా హృదయాల్లో ప్రత్యేక స్థానము సంపాదించుకోగల్గిన ఆమె పేరు పరిశుద్ధ గ్రంధంలో పేర్కొనబడలేదు. అయితే ఆమె చేసిన కార్యము మాత్రము అనితర సాధ్యమనిపిస్తుంది. పట్టుమని రెండు పదుల వయసైనా నిండి వుండదు. లేత యౌవన ప్రాయంలో ఆ చిన్నారి దేవునికై చేసిన త్యాగ పూరిత సమర్పణ మన విశ్వాస జీవితాలకో సవాలు వంటిది.

**యెఫ్తా:** గిలాదు వాడైన యెఫ్తా వేశ్య కుమారుడు. అతని తండ్రి భార్యను బట్టి అతనికి సహోదరులైన వారు అతన్ని అన్యస్త్రీకి పుట్టినవాడవని తృణీకరించారు... తండ్రి యింట స్వాస్థ్యం లేదన్నారు. యెఫ్తా వారి యొద్ద నుండి పారిపోయి టోబు దేశంలో నివసించడము ఆరంభించాడు. కొంతకాలమైన తర్వాత అమ్మోనీయులు ఇశ్రాయేలీయులతో కయ్యానికి కాలు దువ్వుతున్న పరిస్థితుల్లో గిలాదు పెద్దలు యెఫ్తా యొద్దకు వచ్చి అమ్మోనీయులతో యుద్ధము చేయడంలో అధిపతిగా వుండాలని కోరారు. యెఫ్తా పరాక్రమంగల బలాఢ్యుడని వారికీ తెలుసు. ఒకప్పుడు వారు తృణీకరించిన యెఫ్తా వారికిప్పుడు కావాల్సొచ్చాడు. "ఎన్నికైన వారిని వ్యర్థం చేయడానికి లోకంలో నీచులైనవారిని దేవుడు ఏర్పరచుకొనియున్నా' డంటే యిదే కాబోలు. (ఎట్టకేలకు యెఫ్తా ప్రధానుడిగాను, అధిపతిగాను నియమించబడ్డాడు. అప్పుడు యెఫ్తా మిస్పాలో యెహోవా సన్నిధిని తన సంగతియంతయు వినిపించాడు దేవునికి కృతజ్ఞుడయ్యాడు)

మనం కన్నీళ్లు, రక్తం కార్చి మన దారిని సుగమం చేసుకోవాలి.

**ఒకప్పుడు ప్రజగా ఉండక దేవుని ప్రజయైతిమి:** ఒకప్పుడు కనికరింపబడక యిప్పుడు కనికరింపబడిన వారమైతిమన్న కృతజ్ఞత దేవుని యెడల మనకున్నదా?

ముందుగా యెఫ్తా అమ్మోనీయులు రాజు నొద్దకు దూతలను పంపాడు. అయితే అమ్మోనీయుల రాజు యెఫ్తా తనతో చెప్పిన మాటలకు ఒప్పుకోలేదు. తుదకుయుద్ధము అనివార్యమయ్యింది. యెఫ్తా యెహోవాకు మ్రొక్కుకొన్నాడు. దేవుడు తన చేతికి అమ్మోనీయులను నిశ్చయంగా అప్పగించిన యెడల, తాను అమ్మోనీయుల యొద్దనుండి క్షేమంగా తిరిగి వచ్చునప్పుడు, తనను ఎదుర్కోవడానికి తన యింటి ద్వారము నుండి బయలుదేరివచ్చునదేదో అది యెహోవాకు ప్రతిష్ఠిత మగును, మరియు దహనబలిగా దానినర్పించెదనన్నాడు. ఇంతకీ జరిగిందేమిటంటే, యెహోవా అతని చేతికి అమ్మోనీయులను అప్పగించాడు. యెఫ్తా విజయోత్సాహంతో మిస్పాలోనున్న తన యింటికి వచ్చినప్పుడు ఏకైకసంతానమైన అతని కుమార్తె తంబురలతోను, నాట్యంతోను బయలుదేరి అతనికి ఎదురేగింది. ఇది యెఫ్తాకు తట్టుకోలేని షాక్ అయ్యింది. ఎంతగానో తల్లడిల్లి క్రుంగిపోయాడు. అయితే యెహోవా కిచ్చిన మాటచొప్పున చేయడంలో యెఫ్తా కుమార్తెకు దోహదపడిన విధము ఎంతైనా గమనార్హము. యెఫ్తా విశ్వాస వీరుల జాబితాలో ఒకనిగా చేర్చబడినట్లు హెబ్రీ 11:32లో చూడగలం.

**యెఫ్తా కుమార్తె:**

1. భయభక్తులు: యెఫ్తా కుమార్తె దేవుని యందు భయభక్తులు గలది. యెహోవాకు ఇచ్చిన మాటనుండి వెనుదిరగవద్దని చెప్పిన సాహసి. ఆమె తండ్రి నోటనుండి బయలు వెడలిన మాటచొప్పున తనకు చేయమని ప్రోత్సహించిన త్యాగమయి. కొందరు తమ కష్టాలు తీరితే అదిచేస్తాం... యిది చేస్తామని దేవునికి చెప్పుకుంటారు. తీరా అవి తీరాక చెప్పిన మాటలు మర్చిపోతుంటారు. బాప్తిస్మము నాటి నీ తీర్మానాల సంగతేంటి? పెళ్ళి నాటి ప్రమాణాలకు కట్టుబడి ఉండే దాంపత్య జీవితంలో తగాదాలెందుకొస్తాయి? కుటుంబాలు చిన్న పరలోకాలుగా సుఖమయం కావా? పైకి భక్తిగల వారివలె ఉండియు దాని శక్తిని ఆశ్రయించని వారునై యుంటే ఏమి ప్రయోజనం? మీ మాట అవును అంటే అవును కాదంటే కాదు అని యుండవలెనన్న ప్రభువు మాటలు పాటిద్దాము. దేవుడు చెప్పింది చేయడము, ఆయన యెదుట నీవు చేసిన తీర్మానాలకు కట్టుబడివుండటంలో నీ భయభక్తులు రుజువు కావాలి. యెహోవా యందు భయభక్తులు గలిగిఉండుటయే జ్ఞానమునకు మూలము. సామెతలు 9:10.

సోదరుడా! సోదరీ! ప్రభువు పనిలో పరిశుద్ధ పౌరుషము కలిగి ఉందాము. మాటల్లోనేగాక క్రియల ద్వారా ప్రభువు యందు మనకున్న భయభక్తులను రుజువు పర్చుకుందాము.

**2. తండ్రికి పేరు:** చిన్న వయస్సులో పెద్దమనస్సు కల్గిన యెఫ్తా కుమార్తె యొక్క పేరు ఏమిటో పరిశుద్ధ గ్రంథంలో పేర్కొనబడలేదు. ఆమె పేరు సంగతెలావున్నా, ఆమె సమర్పణా కార్యం ఆమె తండ్రికి పేరు తెచ్చిపెట్టింది. యెఫ్తా కుమార్తెగా ప్రసిద్ధికెక్కిన దాన్ని బట్టి తన తండ్రి కీర్తి ఘనతలకు కారకురాలయింది. "తల్లి–దండ్రులను ఘనపరచుము అన్న దేవోక్తి నీ జీవితంలో 'జనులాపుత్రుని కనుగొనిపొగడగ పుత్రోత్సాహము తండ్రికి' అన్నట్లు.. నలుగురిలోనూ నీకున్న సాక్ష్యము ఏమిటి? తల్లిదండ్రులకు విధేయులమైయుండి, వారిని సన్మానించువారముగా ఉందాము. పరలోకపు తండ్రి అనుగ్రహించు మేలును పొందుకుందాము.

**3. సహవాసం:** యెఫ్తా కుమార్తె తన తండ్రి అనుమతి పొందిన మీదట తన చెలికత్తెలతో కూడా పోయి కొండలమీద తన కన్యాత్వాన్ని గూర్చి ప్రలాపించింది. యెహోవాకు ప్రతిష్ఠతమగు యోగ్యత కొరకై సిద్ధపడింది. ఆ రెండు నెలల అంతంలో ఆమె తన తండ్రి యొద్దకు తిరిగిరాగా అతడు తాను మ్రొక్కుబడి చెల్లింపబడిన విధానాన్ని గూర్చి పలు వ్యాఖానాలున్నప్పటికీ, అక్షరార్థంగా చూసినట్లయితే, 'పరిశుద్ధమును, దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడ'న్న పౌలు మాటలలోని భావౌన్నత్యము మనకు స్పష్టమవుతుంది. ఇంతగొప్ప సమర్పణ కొరకైన సిద్ధపాటు విషయంలో ఆమెకు చెలికత్తెలతో గల సహవాసం గమనార్హము. నీ స్నేహితులు... వారితో నీ సహవాసము మాట ఏమిటి? క్రీస్తులో ఎదగడానికి తోడ్పడుతుందా? లేక, నైతిక విలువనుంచి దిగజార్చేదిగా ఉందా? సహవాసము విషయంలో జాగ్రత్తలు తీసుకొందాము.

**ముగింపు:** యెఫ్తా కుమార్తె జీవితపరిమళాలు ఎప్పటికీ గుభాళిస్తూనే ఉంటాయి. క్రీస్తు మిమ్మును ప్రేమించి, పరిమళవాసనగా ఉండుటకు మనకొరకు తన్నుతాను దేవునికి అర్పణముగాను, బలిగాను అప్పగించుకొనెను... 'ఎఫెసి 5:2 ఆయన అసమానమైన ప్రేమకు నేను, నీవు ప్రతిస్పందించి సజీవయాగంగా సమర్పించుకొన్న వారమైతే ఎంత ధన్యులము! విరిగిన మనస్సే దేవుని కిష్టమైన బలులు. దేవుడు మిమ్ములను దీవించునుగాక. ఆమేన్.

**నీ ఆలోచనలు, అనుభవాలపై కంటే దేవుని వాక్కుపై, శక్తిపై ఎక్కువ నమ్మకముంచు.**



# యెహెజ్కేలు పొందుకున్న యెహోవా ప్రభావ స్వరూప దర్శనం



మెంటే దయారాజగిరి
నిడదవోలు 9985882920
తూ॥గో॥ జిల్లా

దేవుని నామము పేరిట అందరికీ వందనాలు. యెహెజ్కేలు గ్రంథం 1 నుండి 3 అధ్యాయాల సారాంశము ధ్యానిద్దాము. యెహెజ్కేలు అను మాటకు దేవుడు బలపరుస్తాడు అని అర్థము. ఈయన సాదోకు" వంశస్థుడు. ఈయన ప్రవక్త మాత్రమే కాదు.. యాజకుడు కూడా. క్రీ.పూ 597 లో బబులోను యూదాను వశం చేసికొన్నపుడు యెహెజ్కేలు కూడా బబులోను చెర లోనికి తీసుకు పోబడ్డాడు. దేవుడు యెహెజ్కేలును ప్రవక్త గా పిలిచి నప్పుడు అతని వయస్సు 30 సంవత్సరాలు. యెహెజ్కేలు సందేశంతో యెహోవా తన ప్రజలను చెర లోనుండి విడిపించి వారిని యెరూషలేమునకు నడిపిస్తాడని అక్కడ వారు నూతన ఆలయంలో యెహోవాను ఆరాధిస్తారని, దేవుని ధర్మశాస్త్ర ప్రకారం జీవిస్తారనే, నిరిక్షణాస్పదమైన వాగ్దానము వుండేవి. ఈ గ్రంథ సారాంశ మేమంటే," లోకానికి సర్వాధికారి యెహోవాయే. ఆయన నివాసస్థలము ఆకాశము . ఆయన సింహాసనము ప్రశస్తమైన నీల రత్న ఖచిత సింహాసనము – యెహెజ్కేలు తండ్రి పేరు "బూజీ" యెహెజ్కేలు సందేశము అతని ఊహ నుండి పుట్టినది కాదు. అది నేరుగా అతనికి దేవుడిచ్చినది. అందుకే గ్రంథంలో "యెహోవా నుంచి వాక్కు వచ్చింది" అని పలు మార్లు ప్రస్తా వించబడింది . 30 వ సంవత్సరము, నాల్గవ నెల, ఐదవ దినమున కెబారు" నదీ ప్రదేశాన బబులోను చెరలోని బందీల మధ్య యెహెజ్కేలు వున్నప్పుడు, ఆకాశము తెరువబడింది. ?

దేవ దర్శనము కలిగింది యెహెజ్కేలుకు. యెహోవా హస్తము అతని మీదికి వచ్చింది. అనగా ఆయనను దేవుడు ఏర్ప రచుకున్నాడని నిదర్శనము ఇది. కెబారు నది, బబులోనుకు దక్షిణాన వున్న యూఫ్రటీసు నది కాలువ, యెహెజ్కేలు తన దర్శనములో ఏమి చూస్తున్నా ఉంటే .. ఉత్తర దిక్కు నుంచి తుఫాను వచ్చింది. బ్రహ్మాండమైన మేఘము కన్పించి అతి ప్రకాశ వంతమైన కాంతి దానిని ఆవరించింది. జ్వాలా మయమైన మెరుపులు మెరిసాయి. ఆ మంటల్లో, కాంతి లో నాలుగు రకాల జీవులు కన్పించాయి. తుఫాను, అగ్ని మయమైన మెరుపులు దైవ సన్నిధిని సూచిస్తున్నాయి. అవి దైవ ప్రత్యక్షతకు సూచనలుగా వున్నాయి . ఈ దర్శనాన్ని 3 భాగాలుగా విభజించ వచ్చు.

2. చక్రాలు ఏ విశాలత (అది మంచు గడ్డ లాగ వుంది) ఇది భూమి మీద సర్వాధిపతి, పరిపాలకుడు యెహోవాయే అని సూచిస్తుంది. అలాగే 4 కెరూబులు వున్నారు . కెరూబుల రూపం మనిషిని పోలి వుంది . అనగా దేవుని ప్రకాశము, పోలిక మానవునిదే.

కెరూబులు తిన్నగా ప్రయాణిస్తున్నాయి. అనగా దేవుని మార్గాలు తిన్ననివి అని సూచిస్తు న్నాయి. అవి ఆత్మే నడిపించినట్లుగా వెళ్తున్నాయి. వాటి కదలిక చాలా వేగంగా వుంది. కెరూబులు దేవుని సంకల్పాన్ని నెరవేర్చటంలో వేగిర పడతాయి. వాటికి అంతటా కళ్ళున్నాయి. అనగా, అవి దేవుడు సర్వత్రా చూడగలడని సూచిస్తున్నాయి. వాటి కదలికల ధ్వని, దేవుని కంఠ ధ్వనివలె వుంది. ఇవన్నీ దేవుని మహిమను? ప్రత్యేక్ష పరుస్తున్నాయి. యెహెజ్కేలు దేవుని మహిమా ఆకాశాన్ని చూస్తున్నానని చెబుతున్నాడు. దేవుడు ఇశ్రా యేలియులను శిక్షించినా కూడా, వారి మధ్యన వున్నాడని యెహెజ్కేలు గ్రహించాడు. మనమూ, దేవుని నామము ధరించి, ఆయన ప్రజలమైనందుకు, ఆయన సన్నిధి మనతో వుందని మనము గ్రహించాలి 'ఎప్పుడైతే ఆయనను మన రక్షకునిగా అంగీకరించామో, ఆయన సన్నిధి మనతోనే వుందని, ఆయన కనుదృష్టిలో మనము ఉన్నామని విశ్వసించాలి. మన నడవడిక, ప్రవర్తన ఆయనకు మహిమ కరంగా వుండాలి, ఆయనకు ఆయాసకరమైన క్రియలు? మనలో వుండరాదని నేర్చుకోవాలి.

యెహోవా శోభాఅకాశము చూసి యెహెజ్కేలు యెహోవాకు సాష్టాంగ పడ్డాడు. దేవుని స్వరము, దేవుని వాక్కు ఆయనకు వినబడుతుంది. దేవుని మహిమ ప్రత్యక్షత యెహెజ్కేలుకు కల్గించడములో ముఖ్య ఉద్దేశము ఏమంటే, యెహెజ్కేలు తన పరిచర్య ప్రారంభానికి ముందు దేవుని మహత్యాన్ని సంపూర్ణంగా 'గ్రహించని, తనను భయభక్తులతో సేవించే ప్రవక్తగా నడచుకోవాలని, మనమునూ, దేవుని స్వరము మనకు వినబడే యోగ్యులుగా జీవించాలి. ఆయన స్వరం కొరకు, ఆయన ఆ దేశాలు ఆజ్ఞల కొరకు ఆయన సన్నిధిలో కనిపెట్టు వారంగా వుండాలి. అది యెహెజ్కేలు దర్శన సారాంశ మేమంటే .. నీల రత్న ఖచిత సింహాసనముపై నరస్వరూపి ఆసీనుడై యుండుట, అగ్ని స్వరూపముగా కనబడుట. ఇంద్ర ధనుస్సు వంటి తేజస్సుతో నిండి యుండుట దర్శనము. ఇది యెహోవా ప్రభావ స్వరూప దర్శనం.

యెహెజ్కేలును దేవుడు నరపుత్రుడా అని సంబోధిస్తున్నాడు ఆయనకు దేవుడు ఆజ్ఞాపించిన సంగతులు వరుసగా 1. చక్కగా నిలువబడుము 2. ప్రకటింపుము 3. భయపడకుము 4 తిరుగుబాటు చేయకుము 5. నా మాటను భుజించుము ఒక ప్రవక్త తన పరిచర్యా విధానంలో అవ్వవలసిన సంగతులన్నీ యెహెజ్కేలుకు తెలియ చేయబడ్డాయి.

**చక్కగా నిలువ బడుము :-** యెహెజ్కేలు ను దేవుడు చక్కగా నిలువ బడుము

అంటున్నాడు. శరీరాకృతి, తిన్నగా వుండటము మాత్రమే కాదు. అనగా బాహ్య : రూపం చక్కనిదిగా, తిన్ననైనదిగా వుండటం మాత్రమే కాదు గానీ, అంతరంగ స్వభావము ఎన్నదగినదిగా, ఉన్నతంగా వుండాలని అర్థము  దైవ పరి చర్యలో వున్న అన్ని వర్గాల వారు, బాహ్య శుద్ధి కరణ మాత్రము కల్గి వుండటము కాదు గాని, అంత రంగ శుద్ధి కలిగివున్నపుడే వారి బోధలు, ఉపదేశాలు వారి పరిచర్య ఫలవంతమై అనేకులకు ఆశీర్వాద కారకముగా వుంటుంది. కొందరు దేవుని ఆజ్ఞాలన్నీ పాటిస్తున్నాము.

శుద్ధులము అని తెలుస్తారు. అంతరంగ పాపాలు దాచిపెడతారు. హృదయ శుద్ధి విస్మరిస్తారు. అంతరంగ శుద్ధి, ఫలవంతమైన, విజయవంతమైన, దేవునికి ప్రీతి పాత్రమైన పరిచర్యకు హృదయ శుద్ధితో పరిచర్య చేయాలని, వంకరబుద్ధికి, వంకరమాటలకు తావివ్వరాదని, దేవుని పరిచారకులు నేర్చుకోవాలి. అభ్యాసము చేసుకోవాలి

**ప్రకటింపుము :-** యెహోవా వాక్కు యెహెజ్కేలుకు వివరిస్తున్నది. తిరుగుబాటు దారులైన జనుల మధ్యకి నిన్ను పంపుతున్నాను. వారిని సిగ్గు మాలిన వారుగా, కఠిన హృదయులుగా వర్ణిస్తున్నారు. తెలిసి తెలిసి పాప కార్యాలు చేయడము, దేవుని విగ్రహారాధనకు మళ్ళడము ఇవన్నీ సిగ్గు మాలిన కార్యాలు. ప్రవక్తలు ఎందరు వచ్చి ప్రకటించినా, అవిధేయతను, మానని, మారని కఠిన హృదయులుగా వుండటం దాని ఫలితము చెరలో, బానిసత్వములో మగ్గి పోవడము. వారు మాట వినినా, వినక పోయిన ప్రకటించడము నీ బాధ్యత అని ప్రవక్తతో చెబుతున్నాడు యెహోవా దేవుడు. నేటి కాలంలో, సువార్త చాలా విరివిగా, ప్రబలంగా ప్రకటించబడుతుంది. మందమైన దురద చెవులతో ప్రభలంగా వినడం వలన ప్రయోజనము ఏముంది? చివరి పీఠం మీదనుండి వినబడుతున్న ప్రతి హెచ్చరిక, అదినాకే అని మనము తలంచే మాంసపు గుండెను మనము కలిగినప్పుడు ఆ సువార్తకు ప్రతి ఫలము వుంది. ఆ మాటల ద్వారా మనము జీవనశైలిని మనం మార్చుకున్నపుడు, దైవాను సారులుగా మనము దేవుని మహిమా ప్రభావ ధర్శనాన్ని అను దినమూ మనము సందర్శించ గలము.

**భయపడకుము :-** ఇంకా యెహెజ్కెలు ఎంత చెయ్యాలో దేవుడు తెలియచేస్తున్నాడు. ముళ్ళ తుప్పల్లో తిరుగా డుతున్నావు అనగా హింసల మధ్య వున్నావు. తేళ్ళ మధ్య నివసిస్తు న్నావు. అనగా ఈ ప్రకటన పరిచర్యలో నీవు ఎదు ర్కొన వలసినవి హింసలు, శ్రమలు, నిందలు, అవమానాలు. పరిచర్య ఎప్పుడూ ముళ్ళ పానుపే. మంచిని విత్తుతున్న చెడు ఎదురవుతూనే వుంటుంది. ప్రతివారూ తమ నాలుకను వాడిగానే వాడతారు. అయిననూ నీవు వారికి భయపడకుము. నేటి కాలములో, దైవ పరిచారకులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇవే. అయినప్పటికీ, యెహెజ్కేలుకు చెప్పినట్టే దేవుడు వారితో

చెబుతున్నాడు. “వారికి భయపడకుము “ ధైర్యముగా నిలువబడి, వారు తిరుగు బాటు చేసినను, మాట వినక పోయి నను, నా మాటలు వారికి తెలియ చేయుము అని, సమస్యలు ఎదుర్కొంటున్న ప్రతీ దైవ పరిచారకుడు ఈ మాటల ద్వారా ధైర్య పడాలి. ముందుకు సాగి పోవాలి !

**తిరుగు బాటు చేయకుము:-** తిరుగుబాటుదారులు నీ మీద తిరుగబడినను వారివలె నీవు చెయకుము. (యెహెజ్కేలుతో దేవుడు, ప్రవక్తలు రక్త మాంసాలు కల్గిన వారే). నరుల స్వభావమే వారికీ వుంటుంది. కోపం, ఆగ్రహం, నిరాశ, నిస్పృహాలు వుంటాయి. వారి అవిధేయతను బట్టే ప్రవర్తన పరిచర్యలో వెనుతిరిగే వుంటాయి. అవన్నీ అధిగమించాల్సిన బాధ్యత పరిచారకులకు వుంది. దైవకార్యాలు విజయవంతంగా జరుగుతున్నపుడు, అపవాది తన పనిని తీవ్రంగా చేస్తుంది. అలాంటి శోధనలను, అపవాది పన్నాగాలను ప్రార్థన తో త్రిప్పికొట్టే విజ్ఞులుగా వుండాలి. ఇశ్రాయేలీ యుల తిరుగు బాటుకు విసుగు చెందక, నిరాశకు గురి కాకుండా, వారికి సువార్త ప్రకటిస్తూ నే వుండాలని దేవుడు యెహెజ్కేలుకు తెలియ చేస్తున్నాడు. దైవపరిచారులకు సహనం, దయ ఎంతైనా అవసరం.

**నా మాటలు భుజించుము:-** యెహెజ్కేలు చూస్తుండగా, దైవగ్రంథం పట్టుకొనిన ఒక చెయ్యి అతిని ముందుకు చాపబడింది. అది ఎత్తబడినపుడు అందు లోపల, బయట కూడా వ్రాయబడింది ఏమంటే “ మహా విలాపము”, “మనో దుఖ:ము”, రోదనము” అని. దేవునిపై తిరుగుబాటు చేస్తె కలిగేవి ఇవే. ఆ గ్రంథాన్ని ఆహారంగా భుజించమంటున్నాడు దేవుడు. ఆగ్రంథాన్ని తినిపించాడట. అది ప్రవక్త నోటికి మధురంగా వుందట. దైవవాక్కు మనకునూ మధురంగా, జుంటితేనె ధారలవలె వుండాలి. దానిని భుజించి జీర్ణం చేసుకొని, దాని శక్తిని అణువణువునా నింపుకోవాలి. వాక్యమే దేవుడు. వాక్యపు వెలుగులో, దివారాత్రములూ, మనలను మనము పరీక్షించుకొని, సరిచేసు కోవాలి. పరలోక మార్గము చూపుతుంది. అది మనకు. ఒక ప్రవక్తకే దేవునితో ముఖాముఖి సంభాషించే అర్హునికే అవసరత ఉంటే నరులమైన మనకు పరిశుద్ధ గ్రంథ ధ్యానం ఎంత ఆవశ్యకమో కదా! చదివితేనే దీవెనలట. మరి అనుసరిస్తే పరమ దీవెనలు కదా! అవగాహన చేసికొని పాటిద్దాం.

దేవుని ప్రజలమధ్య సేవా పరిచర్య ప్రారంభానికి ముందు, యెహెజ్కేలుకు, దేవుడు తన మహిమా ప్రభావ దర్శనాన్ని కల్గించి పరిచర్య సిద్ధపాటుకు ఆవశ్యక మైన అన్ని విధానాలను అవగాహన పరిచాడు. నేటి పరి చారకులు ఈ విధి విధానాలను అవగాహన చేసికొని, అనుసరించాల్సిన వారముగా వున్నాము, దేవుడు మనలను దీవించి సిద్ధపర్చును గాక.

**నిరాశతో చతికిలబడడం కంటే తెగింపు. గుండె నిబ్బరం ఉత్తమం.**

# Sinlessness పవిత్రత



శ్రీమతి బి. విమలారెడ్డి

పవిత్రుడైన యేసుక్రీస్తు ప్రభువు నామమున పాఠకులందరికీ వందనములు. “ఆయన (యేసుప్రభు) సమస్తమైన దుర్నీతి నుండి మనలను విమోచించి సత్క్రియల యందాసక్తిగల ప్రజలను తన కోసరము పవిత్రపరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్నుతానే మనకొరకు అర్పించుకొనెను’ అని తీతుకు 2:14 లో పౌలు చెప్తున్నాడు. పవిత్రత లేకుంటే మనము దేవుని సన్నిధిలోకి వెళ్లలేము కాబట్టి పవిత్రులగుటకు మనము కృషి చేయాలి. ఈ ప్రయత్నములో మొదటిగా పవిత్రత అంటే: ఏమిటో తెలుసుకుందాము, కీర్తన 24:3,4 “యెహోవా పర్వతమునకు ఎక్కదగినవాడెవడు? ఆయన

పరిశుద్ధ స్థలములో నిలువదగిన వాడెవడు? వ్యర్థమైన దానియందు మనసు పెట్టకయు కపటముగా ప్రమాణము చేయకయు, నిర్దోషమైన చేతులను శుద్ధహృదయమును కలిగియుండువాడే.” తన ఎదుట నిలబడాలంటే పవిత్రులుగా ఉండాలని దేవుడు స్పష్టీకరించాడు. కీర్తనాకారుడు చెప్పిన పవిత్రత ఏమిటో అర్థము చేసుకోవడానికి ముందుగా నిర్దోషమైన చేతులు, శుద్ధ హృదయము అంటే ఏమిటో కూడా తెలుసుకోవాలి. నిర్దోషమైన చేతులు అంటే ఒప్పుకోనివియు, పశ్చాత్తాపపడనివియు అయిన పాపాలు లేకుండుట అని అర్థము చేసికోవచ్చును, తప్పులు లేనితనము అనుకోవచ్చును. మన పాపాలు ఒప్పుకొని క్షమాపణ పొందినప్పుడు దేవుని ఎదుట నిలబడగలము.

ఆత్మీయంగా అపవిత్రతతో నిండిపోయిన ఈ లోకంలో దేవుని మహిమ కొరకు నిలబడాలంటే మనకు శుద్ధహృదయము కావాలి. ఈ పదానికి వాడబడిన హెబ్రీపదము “బరార్” దాని అర్థము కడుగుట, పవిత్ర పరచుట, మెరుపుతెచ్చుట లేక రుజువు చేయుట. ఈ నాలుగు పదాలు కలిపి ‘శుద్ధహృదయము’ అను పదాన్ని వివరిస్తాయి. ఈ మాటలు అర్థము చేసికొందాము,

**కడుగుట:–** కీర్తన 51:7 లో దావీదు, “నేను పవిత్రుడగునట్లు హిస్సోపుతో నా పాపము పరిహరింపుము, హిమముకంటెను నేను తెల్లగా నుండునట్లు నన్ను కడుగుము” అని దేవునికి మొఱ్ఱపెట్టుకొన్నాడు. పాపాలను కడిగి, కప్పివేయమని బ్రతిమాలుతున్నాడు. దేవుని మహాకృప వలన ఈనాడు యేసయ్య రక్తము మన పాపాలను కడుగుతుంది, కప్పివేస్తుంది.

పవిత్ర పరచుటు: యేసు రక్తము మొదట కడిగి, ఆపైన పవిత్ర పరుస్తుంది.

**మెరుపు తెచ్చుట :–** క్రీస్తును కలిగి ఉంటే మన హృదయము వెలిగించబడుతుంది, దానిలోని మెరుపు మన ముఖములో ప్రతిబింబించాలంటే రుద్దబడాలి.

**దేవుడు తన పథకాలను నెరవేర్చడానికి మన విశ్వాసం కూడా ఆయనకు తోడ్పడుతుంది.**

రుజువు చేయుట: మన జీవిత విధానము ద్వారా లోకానికి మనము పవిత్ర, పరచబడ్డామని రుజువు చేసి దేవుని మహిమ పరచాలి.

దేవుడు ప్రతి విశ్వాసి నుండి పవిత్రత కోరుకుంటున్నాడు, ఆదేశిస్తున్నాడు. విశ్వాసము లేకుంటే దేవునితో సంబంధం కలిగి ఉండలేము, ఆయన సన్నిధిలోని ఆనందము అనుభవించలేము. మనము దేవునికి చెందినవారము అను సత్యముపై మన ఆత్మీయ పవిత్రత ఆధారపడి ఉంటుంది. ఆయన మన సృష్టికర్త, విమోచకుడు కాబట్టి మనము పరిశుద్ధులముగా ఉండాలి దేవుడు మనలను సృష్టించినపుడు పరిశుద్ధులుగాను, నిష్కల్మషులుగాను చేశారు. పాపము వలన మన సృష్టికర్తతో సంబంధము కోల్పోయాము. సృష్టికర్తతో అనుబంధము కలిగి ఉండాలంటే తప్పక పవిత్రమైన జీవితము గడపాల్సి ఉంది. కుమారుడైన దేవుడు, యేసు ప్రభువు మన పాప పరిహారము చెల్లించుటకై ప్రాణము పెట్టాడు కాబట్టి మనము ఆయనకు చెందిన వారము. 1. కొరింథీ 6:19,20లో పౌలుగారు ఈ సత్యము గ్రంథస్తము చేశాడు. ఆయన మనలను సొంతము చేసుకున్నాడు కాబట్టి మనము పాపరహితమైన జీవితము జీవించ బద్ధులమై ఉన్నాము. నైతిక బాధ్యత కూడా అయినా పరిశుద్ధులుగా ఉండాలంటే దేవుని సహాయము అవసరము, యేసు క్రీస్తు రక్తము యొక్క శక్తి ద్వారా మనలను పవిత్ర పరచు కోవచ్చు 1.(యోహాను 1:9). చెప్పశక్యము గాని శక్తి గలవాడు మన సృష్టికర్తయైన పరిశుద్ధ దేవుడు మన పాపాలను ఒప్పుకొని, పూర్ణహృదయముతో ఆయనను వెదకుతూ, ఆయన కొరకు అశకలిగి ఉంటే, ఆయన శక్తితో మనలను పరిశుద్ధపరుస్తాడు.

2 తిమోతి 2:20 పౌలు ఈ విధంగా అంటున్నాడు: "గొప్ప యింటిలో వెండి పాత్రలను, బంగారు పాత్రలును మాత్రమే గాక కఱ్ఱవియు, మంటివియు కూడా ఉండును, వాటిలో కొన్ని ఘనతకును, కొన్ని ఘనహీనతకును వినియోగింపబడును. దేవుడు తన పనులలో బంగారువి కఱ్ఱవి అన్ని వాడుతాడు గాని ఆపవిత్రమైన పాత్రలు వాడడు, మనము ఆద్భుతమైన తలాంతులు, అధిక సంపదలు గలవారమై ఉండచ్చు కాని దేవుడు ఇవేమీ లక్ష్య పెట్టడు, ఆయన మనము ఎంత పవిత్రంగా ఉన్నామో అని మాత్రము చూస్తాడు, పవిత్రులను మాత్రమే వాడుకొంటాడు. ఒక పవిత్ర విశ్వాసి దేవుని చేతిలో బలమైన ఆయుధము, నిర్దోషమైన చేతులు, శుద్ధ హృదయము కలిగి ఉంటేనే దేవుడు తన పరిచర్యలో వారు పవిత్రంగా ఉంటే దేవుడు తన ఆశీర్వాదాలను కుమ్మరిస్తాడు. సి.హెచ్. స్పర్జన్ ఇలా అన్నాడు

" దేవుడు మన పాపాలను క్షమించినపుడు సంపూర్ణంగా క్షమిస్తాడు. మనలను నీతి మంతులనుగా చేసి, ఆ తర్వాత తన కుటుంబములోకి దత్తపుత్రులుగా చేర్చుకొంటారు, పరలోకానికి సిద్ధ పరుస్తాడు. తన కృపను మనపై కుమ్మరిస్తాడు. ముసలితనం వరకు సంరక్షించి ఆపైన నిత్య నివాసానికి తీసుకెళ్తాడు పవిత్రంగా ఉంటే పరలోక ఆశీర్వాదాలన్ని మనవే.

2 పేతురు 3:12 లో మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను, భక్తితోను ఎంతో జాగ్రత గలవారై యుండవలెను " అని ఒక ఆదేశము ఇవ్వబడింది. ఇది ఎలా జరుగుతుంది?

**1) నీవు ఏమి చూస్తున్నావో దానిని బట్టి జాగ్రత్తగా ఉండాలి:-** 2 సమూయేలు 11 వ ఆధ్యాయంలో దావీదు బత్షెబతో చేసిన పాపము ఆమె భర్తను చంపించుట చూడగలము. దావీదు జీవితంలో ఇవి చీకటి ఘడియలు, ఒక సాధారణమైన విషయము పదే పదే చూడటం వలన ఆక్రియ భయంకరమైన పాపములోకి దారితీసింది. బత్షెబ స్నానము చేస్తున్నపుడు చూసినను వెంటనే వెళ్లిపోయి ఉంటే పాపములో పడి ఉండేవాడు కాడు. ఈనాడు మీడియలో అసభ్య సన్నివేశాలు ఎన్నో మన కళ్ళ ముందుకు వస్తుంటాయి. పవిత్రంగా ఉండాలంటే అవి చూడకుండా ఉండాలి.

**2) ఎక్కడి కెళ్తున్నావో జాగ్రత్తగా గమనించుకోవాలి :** న్యాయాధిపతులు 15 లో దేవునిచే నాజీరుగా ప్రతిష్టించబడిన వ్యక్తి సరైన స్థలాలకు వెళ్లక పోవుట చేత పాపములో ఎలా పడుతాడో స్పష్టంగా చూడగలము. దేవుని పనికై ఏర్పరచబడిన సమ్సోను ఒక స్త్రీ మోజులో పడి, ఆమె ఇంటికి వెళ్లడము చూస్తున్నాము. న్యాయా 16:1 లో "సమ్సోను గాజాకు వెళ్లి వేశ్యనొకతెను చూచి ఆమె యొద్దకు చేరెను" అన్యుల ప్రాంతానికి వెళ్లుట ఒక తప్పు, ఆ వేశ్య ఇంటికి వెళుట రెండవ తప్పు. పాపము చేయకుండా ఉండాలంటే "యౌవ్వనేచ్ఛల పారిపొమ్ము నుండి పారిపొమ్ము (2 తిమో 2:22) పాటించాలి .

**3) నీకేమి కావాలో దానిని బట్టి జాగ్రత్త పడాలి :-** నీ మదిలోని కోరికలు నీ జీవిత విధానంపై ప్రభావము చూపిస్తుంది. కాబట్టి ఫిలిప్పీ 4:8 లో పౌలు చెప్పినట్లు, ఏవి సత్యమైనవో ఏవి మౌన్యమైనవో ఏవి న్యాయమైనవో ఏవి పవిత్రమైనవో ఏవి ఖ్యాతిగలవో వాటి మీద ధ్యానముంచుకొనుడి ఆయన సన్నిధిలో ఉండాలని కోరుకోవాలి.

**4) నీవు ఎందుకు జీవిస్తున్నావో తెలుసుకొని జాగ్రత్త పడుము :-** నీవు ఎలా జీవిస్తున్నావో అనునది నీవు ఎందుకు జీవిస్తున్నావో అనే అంశము అర్ధము చేసికొనుటపై ఆధారపడి ఉంటుంది. మనము దేవుని మహిమార్థము జీవిస్తున్నాము, నిత్యా జీవములోకి ప్రవేశించుటకు సిద్ధపడుతున్నాము అనే విషయము అర్థమయితే తప్పనిసరిగా మన జీవిత విధానము మారిపోతుంది. ఒకానొక రోజున నిత్యజీవములోకి వెళ్తామనే నిరీక్షణ కలిగియున్నవారు తప్పని సరిగా పరిశుద్ధంగా ఉండాలి.

**5) పరిశుద్ధంగా ఉండాలనే నిర్ణయం కలిగియుండాలి.:-** నిర్ణయము తీసికొంటెనే మన జీవితాలలో పరిశుద్ధత మొదలవుతుంది. యోబు పరిశుద్ధంగా ఉండాలనే నిర్ణయం తీసికొన్నాడు కాబట్టి అతని మనస్సులో ఎప్పుడూ పరిశుద్ధత కలిగిఉన్నాడు, యోబు 27:5 లో "మరణమగు వరకు నేనెంత మాత్రమును యదార్థతను విడువను. నా నీతిని విడువక గట్టిగా పట్టుకొందును, అంటున్నాడు. మనము. ఇంతవరకు ధ్యానించుకున్న అంశాలు కలిగి ఉంటే పవిత్రంగా ఉండగలము.

**మన జీవితం అనే వస్త్రాన్ని దేవుడు తన స్వరూపం వచ్చేలా కత్తిరిస్తాడు.**

ఈ పవిత్రత ఎలా నిలబెట్టుకోవాలన్నది కూడా తెలుసుకుందాము, (కీర్తన 139:23,24) లో దావీదు చెప్పిన మాటలు జ్ఞాపకము చేసుకుందాము : "దేవా, నన్ను పరిశోధించి నా హృదయమును తెలిసికొనుము, నన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలిసికొనుము. నీ కాయాసకరమైన మార్గము నాయందున్నదేమో చూడుము, నిత్య మార్గమున నన్ను నడిపించుము" దేవుడే మన పాపాలు చూపితే, పశ్చాత్తాపపడి క్షమాపణ పొందే అవకాశముంది. మనలను మనము పవిత్రంగా ఉంచుకొనుటకు ఇది మన అనుదిన ప్రార్థనాంశము కావాలి, పాపమంటే అసహ్యము ఏర్పడాలి. పాపము గురించి నిర్లక్ష్యంగా ఉండకూడదు, అది వింటేనే రోగము వచ్చినట్లు తలంచాలి (ప్రకటన 3:16) లో దేవుడు లవొదికయ సంఘంతో "నీవు నులివెచ్చగా ఉన్నావు గనుక నేను నిన్ను నా నోట నుండి ఉమ్మివేయ నుద్దేశించుచున్నాను అన్నాడు అటువంటి పరిస్థితి నుండి మనలను పవిత్రత కాపాడుతుంది.

ఈ లోకంలో ఉన్నంతవరకు పాపము లేకుండా పరిపూర్ణులుగా ఉండుట అసాధ్యమే గాని దేవుడు మనతో మనలో ఉంటే "అసాధ్యము" అనుమాట మన దరిదాపులకు రాదు. రోమా 14:10 లో, "మనమందరము దేవుని న్యాయపీఠము ఎదుట నిలుతుము"... "ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్కయొప్పగింపవలెను (12) అని వ్రాయబడి ఉంది. ఏరోజు లెక్క ఆ రోజే అప్పజెప్పి మన జాబితాను కుదించి వేసుకోవాలి. ఏరోజు పాపాలు ఆరోజే ఒప్పుకొని క్షమాపణ పొందుకుంటే, వాటి మాలిన్యంతో మన పవిత్రత మట్టి కొట్టుకొని పోతుంది. మనలను మనము పరిశుద్ధాత్మని చేతికి సంపూర్ణంగా అప్పగించుకుంటే, ఆయనే శుద్ధీకరిస్తాడు. చీకటిలో జీవిస్తున్నపుడు మనలో పేరుకుపోయిన కల్మషమంతా తొలగించి పరిశుద్ధాత్మ తన ఆలోచనలతో నింపుతాడు.

మరి మనమంతా పరిశుద్ధులుగా ఉండుట తప్పనిసరి అని తెలుసుకున్నాము కాబట్టి, ఆ వైపుగా పయనిద్దామా ! దేవుడు మనకు సహాయం చేయునుగాక ఆమెన్.

**ఉపవాస ప్రార్థనలు :**

గత 25 సంవత్సరాలుగా ప్రతి శనివారము ఉపవాస ప్రార్థనలు ఉదయం 10 గం॥ల నుండి సా॥6.00 గం॥ ల వరకు ప్రత్యేకంగా యేసు అనుచరులుగా మీరు పంపిస్తున్న ప్రతి ప్రార్థన అవసరత కొరకు ఆఫీసులో ప్రతిరోజు సేవకులు మరియు సేవక బృందం ప్రార్థిస్తున్నారు ప్రతి శనివారం ఉదయం 11 గం॥లకు యూట్యూబ్ లో లైవ్ టేలికాస్ట్ జరుగుతుంది JFMBAKTHSINGHని సబ్స్క్రైబ్ చేసుకోండి అందులో పాలుపొందగలరు. మీ ప్రార్థన మనవులు వాట్స్ప్ మరియు కాల్స్ ద్వారా తేలియజేయవలసిన మా ఫోన్ నెంబర్సు 7660002419, 7660002420, 7660002421, 7660002422



# ఏరుకొన్న పరిగె



-సహో. కె.పి. సుగుణాకర్
అనంతపురం

1. "పక్షివలె, నీ కొండకు పారిపొమ్ము అని మీరు నాతో చెప్పుట యేల?". (కీర్తనలు 11:1) సహోదరి మేబెల్ ఫ్రాన్సిస్ దేవుని సేవకు సమర్పించుకొని అమెరికా నుండి జపానుకు మిషనరీగా వెళ్ళింది. జపానులోని అనేక పట్టణములలో సువార్త ప్రకటించింది. హిరోషిమా పట్టణములో సువార్త ప్రకటించినప్పుడు ముట్సుకో హసెగవ అనే యౌవనస్థురాలు ప్రభువును రక్షకునిగా అంగీకరించింది. వెంటనే దేవుని వాక్యమునకు విధేయత చూపి బాప్తిస్మ సాక్ష్యమిచ్చింది. మరియు తనుకూడ తన బోధకురాలు మేబెల్ వలె దేవుని సేవకు తన జీవితము సమర్పించుకోవాలనుకుంది. జపానులో సాతాను బంధకములలో ఉన్న అనేకులను క్రీస్తు యొద్దకు నడిపించాలని ఆశపడింది. తన కోరిక సఫలపరచమని ప్రార్ధన చేసికొనేది.

అయితే ఆమె యింటివారు ఆమె తీర్మానమునకు ఒప్పుకొనలేదు. ఒక క్రైస్తవేతరుని తీసికొనివచ్చి అతనితో ఆమెకు వివాహము చేసారు. ఆమె ముగ్గురు కుమార్తెలకు జన్మనిచ్చింది. ప్రతిదినము వాక్యము చదువుకొంటూ ప్రార్ధన చేసికుంటూ ప్రభువులో బలపడింది.

అవి రెండవ ప్రపంచ యుద్ధదినాలు. అన్ని దేశాలు యుద్ధములో పాల్గొంటున్నాయి. జపాను చక్రవర్తి ఆజ్ఞ ప్రకారము మగవారందరూ సైన్యములో తప్పక చేరిపోవాలి. ముట్సుకో భర్త కూడ సైన్యములో చేరిపోయాడు. అయితే కొద్ది కాలానికే యుద్ధములో చనిపోయాడు. ఆ వార్త విని ముట్సుకో చాలా దుఃఖములో మునిగిపోయింది. తన భవిష్యత్తు అంధకారములో పడిపోయిందని భావించింది. ఏ సంపాదన లేకుండ తన ముగ్గురు

కుమార్తెలను ఎలా పోషించాలోనన్న దిగులు ఆమెను క్రుంగదీసింది. ఆత్మహత్య ఒక్కటే తనకు శరణ్యమనుకుంది. దినమంతా అవే ఆలోచనలతో గడిపింది. ఒక దినము ప్రభువు ఆమెతో మాట్లాడారు. భయపడక తన యందు నమ్మిక ఉంచమని చెప్పాడు. ఆత్మహత్య చేసికొని నరకానికి వెళ్ళవద్దని తను దేవుని సేవ చేయాలని ఆశపడినా, తన కోరిక నెరవేరలేదుగనుక, ఇప్పుడు తన ముగ్గురు కుమార్తెలను దేవుని యందు భయభక్తులతో పెంచి, వారిని దేవుని సేవకు సమర్పించమని చెప్పాడు. సదాకాలము నేను నీకు తోడుగా ఉంటానని చెప్పి ఆమెను ధైర్యపరిచాడు. ఆమెకు గొప్ప ఆదరణ లభించినట్లయింది. ఆమె

బంధువుల హాస్పిటల్లో చిన్న ఉద్యోగము సంపాదించింది. జపాను ఆమెరికాలోని ఒక ఓడరేవు మీద బాంబులు వేసి అనవసరముగా అమెరికాతో వైరము తెచ్చుకొంది. అమెరికా ప్రెసిడెంటు రూజ్వెల్టుగారు చనిపోయినందున వైస్ ప్రెసిడెంటు హారిట్రూమన్‌గారు ప్రెసిడెంటు బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. అమెరికా జపానులోని అనేక పట్టణముల మీద బాంబులదాడి జరిగించి చాలా నష్టము కల్గించింది. ఓటమిని అంగీకరించి లొంగిపొమ్మని ట్రూమన్‌గారు జపానును హెచ్చరించాడు. లేకపోతే ఆ దేశానికి ఇంకా చాల పెద్దనష్టము జరుగుతుందని తెలిపాడు. ఫలాని తారీఖు లోపల లొంగిపోతున్నట్టు ప్రకటించమని చెప్పాడు. అయితే జపాను ఆయన హెచ్చరికను ఖాతరుచేయలేదు. లొంగిపోవుటకు అంగీకరించలేదు. గడువు దాటిపోయినా ట్రూమన్‌గారు ఓర్పుతో కొన్నిదినాలు వేచి చూచాడు.

ఈ లోపల ట్రూమన్‌గారు జపానులోని ముఖ్యనగరములు, వాటి జనాభా మొదలగు వివరములు అధికారుల నుండి తీసికున్నాడు. ఆ వివరములలో జపానువారి మతమునకు సంబంధించిన పుణ్యక్షేత్రములను చేర్చవద్దని చెప్పాడు. ఆగస్టు, 1945న ముట్సుకో హిరోషిమాలోని తన యింటిలో ఉదయాన్నే తన పనులు చేసికొంటూవుండగా దేవుని స్వరము వినింది. తన చెవిలో "పక్షివలె నీ కొండకు పారిపొమ్ము" (కీర్త 11:1) అనే మాటలు వినబడుతూ ఉన్నాయి. ఇంటిలో ఎక్కడకు వెళ్ళినా అవే మాటలు తిరిగి, తిరిగి ఎవరో వినిపిస్తున్నారు. ఆ స్వరము, ఆ మాటలు తప్ప తనకు ఇంకేమీ వినబడడం లేదు. ఒక వింత అనుభవముతో నింపబడింది. ఆత్మీయురాలు గనుక ప్రభువు తనతో మాట్లాడుతున్నాడని గ్రహించింది. కొండకు పారిపో, కొండకు పారిపో అని తను విన్న దేవుని స్వరమునకు లోబడాలని అనుకుంది, ఎందుకు పారిపొమ్మని చెప్తున్నాడో ప్రభువుకే తెలుసు అని అనుకుంది. తన జీవితములో ఇంత స్పష్టముగా దేవుని స్వరము తను ఎప్పుడూ వినలేదు. దేవుడు తనను దగ్గరలో ఉన్న కొండకు పక్షివలె పారిపొమ్మని తన మేలు కొరకే చెప్తున్నట్టు గ్రహించింది. ఇక ఆలస్యము చేయక వెంటనే ఒక వాహనములో తనకు అవసరమయిన సామాను తీసికొని తన ముగ్గురు కుమార్తెలతో దేవుడు తనకు గుర్తు చేసిన కొండకు వెళ్ళిపోయింది.

మరుసటి దినము ఆగస్టు 6, 1945, ముట్సుకో ఉదయానే 8 గంటల 16 నిమిషాలకు తను ఉన్న కొండమీద నుండి హిరోషిమా వైపు చూసింది. దేదీప్యమైన కాంతితో కన్నులు చూడలేనంత వెలుగు విరజిమ్ముతూ ఆకాశములో పుట్టగొడుగు ఆకారములో దట్టమైన పొగ పైకి లేస్తుండడము చూసింది, ఏదో భయంకరమైన విపత్తు పట్టణమునకు జరిగిందని ఊహించింది.

అమెరికా హిరోషిమా పట్టణముపై యాటమ్ బాంబ్ ప్రయోగించింది. పట్టణము

సర్వనాశనమయిపోయింది. ఎటు చూసినా మంటలే. కొన్ని వేల డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత. పచ్చగా ఏదిలేదు. భవనములన్ని నేలమట్టమయినాయి. ఆ క్షణంలో కొన్ని వేలమంది చనిపోయారు. (90,000-1,66,000) 60% శరీరము కాలిపోయినవారి బాధ రోధన ఎవరూ వర్ణించలేరు. రెడియేషన్ కిరణాల వలన శరీర భాగములు ఊడివస్తున్నాయి.

ఇంత నాశనము జరిగినా జపాను లొంగిపోతున్నట్టు ప్రకటించలేదు. తిరిగి ఏమెరికా వారు ఆగస్టు 09, 1945 నాగసాకి అనే పట్టణము మీద మరొక యాటం బాంబు ప్రయోగించారు. పట్టణమములో సర్వము నాశనమయిపోయింది. ఆ క్షణంలో 60,000 - 80,000 మంది చనిపోయారు.

ఇంత నాశనము రుచిచూచిన తరువాత జపాను ఆగస్టు 15, 1945న బేషరతుగా లొంగిపోతున్నట్టు ప్రకటించింది. దానితో సెప్టెంబరు 2న రెండవ ప్రపంచయుద్ధం ముగిసింది.

ముట్సుకో తన ముగ్గురు కుమార్తెలు కొండమీద క్షేమముగా ఉన్నారు. పట్టణము నశింపులో ఆమె నశించిపోకుండ దేవుడు ఆమెను కాపాడేడు. లోతు కాపురమున్న పట్టణములను దేవుడు నాశనము చేసినప్పుడు ఆ నాశనము మధ్యలోతు నశించిపోకుండ కాపాడబడినట్టు (ఆదికాండము 19.29) ప్రభువు తనను, తన కుమార్తెలను కాపాడేడని ముట్సుకో గ్రహించి ప్రభువుకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించింది.

ముట్సుకో ముగ్గురు కుమార్తెలు పెద్దవారైనప్పుడు, ఒక కుమార్తె జమైకాకు, మరొక కుమార్తె ఆఫ్రికాకు, చివరి కుమార్తె ఇండియాకు దేవుని సేవ నిమిత్తము సమర్పించుకొని, మిషెనరీలుగా వెళ్ళారు. ప్రభువు ఆమె అతను నెరవేర్చాడు.

ముట్సుకో తన అద్భుత సాక్ష్యమును జపాను అంతటా ప్రకటించి అనేకులను దేవుని ప్రక్కకు త్రిప్పింది. ప్రభువు నామము ఆమె ద్వారా ఎంతో మహిమ పరచబడింది. దేవునికే మహిమ కలుగునుగాక! ఆమేన్!!

2. పాత స్థితిని జ్ఞాపకముచేసి దెప్పి పొడిచేవారు

1793 సంవత్సరము నవంబరు పదకొండవ తేది విలియంకేరి గారు తన కుటుంబముతో క్రీసు సువార్త ప్రకటించు నిమిత్తము మిషనరీగా భారతదేశమునకు వచ్చాడు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. మేధావి. నిగర్వి, సాత్వికుడు. బహుభాషా కోవిదుడు. కృషి, పట్టుదల, అంకితభావం గల వ్యక్తి. ఆశయ సాధనకు రాజీలేని పోరాటము చేసిన ధీశాలి. తన సహచరులతో కలిసి బైబిల్ను దాదాపు నలువది భాషలలో అనువదించి ముద్రించాడు. 1818 సం॥న సిరంపూర్లో ఒక కళాశాలను స్థాపించాడు. సతీసహగమనము శిశుహత్య, కుష్టరోగులను సజీవముగా కాల్చివేయుట మొదలగు సాంఘిక దురాచారములను రూపుమాపుటలో నిర్విరామ కృషిచేసి విజయము సాధించిన సంఘ సంస్కర్త.

ఇటువంటి ప్రతిభాశాలిని ఇండియా గవర్నరు జనరల్ గారు ప్రభుత్వము తరుపున పార్టీకి ఆహ్వానించారు. ఇంకా కొంతమంది ప్రముఖులను కూడ ఆహ్వానించారు. ఆహ్వానింపబడినవారిలో ఒక వ్యక్తి కేరిగారిని చూచి ప్రక్కనున్న వ్యక్తితో "ఇదివరలో చెప్పులు తయారు చేసుకొనే ఆ కేరీనే గదా ఇతను" అని ప్రశ్నించాడు. ఆ ప్రశ్న కేరిగారిని ఎంతో అవమానించేదిగా హేళన చేసేదిగా వుంది.

ఆ మాటలు కేరిగారు విన్నారు. ఆయన ఏ మాత్రము సంయమనం కోల్పోకుండ ఆ ప్రశ్న అడిగిన వ్యక్తితో "నేను చెప్పులు తయారు చేసేవాడిని కాదండి, వాటిని బాగుచేసేవాడిని మటుకే" అని అన్నాడు. అటువంటి సమాధానము కేరిగారి దగ్గర నుండి వస్తుందని అతను ఊహించలేదు. ఆ సమాధానమునకు అతను విస్తుపోయాడు. కేరిగారు తన పాతస్థితిని తలంచుకొని సిగ్గుపడిపోతాడని అవమానముతో తలదించుకుంటాడని అనుకున్నాడు. అయితే యీ విధంగా జరుగకపోయేసరికి అతనే ఆ ప్రశ్న అడిగినందుకు సిగ్గుపడిపోయాడు. పూర్తి సంస్కారము లేనివాడుగా తను ప్రవర్తించినట్టు గ్రహించాడు. విలియంకేరిగారు ఎంత ఉదాత్తంగా, హుందాగా సమాధానమిచ్చాడో తలంచుకొని ఆశ్చర్యపోయాడు. తృణీకార భావము పోయి కేరిగారి మీద గౌరవము పెరిగిపోయింది. భవిష్యత్తులో యిటువంటి తప్పు ఎన్నడూ చేయకూడదని తీర్మానించుకున్నాడు.

"వారు యథార్థవంతులను కొట్టవలెనని... చేదు మాటలను బాణములుగా సంధించుదురు" (64:3-4).

"కత్తిపోటువంటి మాటలు పలుకువారు కలరు" (సామెతలు 12:18)


★ కావాలి ★ ★ కావాలి ★ ★ కావాలి ★

యేసు అనుచరుల పరిచర్య బహు బలంగా విస్తరిస్తున్న పక్షాన సేవకులు కావలెను. మిషనరీ పరిచర్య దర్శనము కలిగినవారు ఆంధ్ర, తెలంగాణాలోని క్రొత్త జిల్లాల్లో విస్తరించాము. "కోత విస్తారముగా ఉన్నది". పనివారు తక్కువగా ఉన్నందున మిషనరీ దర్శనము కలిగిన వారు యేసు అనుచరులతో కలిసి పనిచేయుటకు ఆసక్తి కలిగినయున్న వారు మమ్మల్ని కలిసి సంప్రదించగలరు. సెల్ నెం.: 7660002400, 7660002419, 7660002420, 7660002421, 7660002422

పుస్తకాల పరిచర్య :



ప్రియతమ జోషి అన్నగారు వచనం వెంబడి వచనం ధ్యానాలలో పరిశుద్ధ గ్రంథము నుండి ఆదికాండ గ్రంథము పుస్తక రూపములో సిద్ధంగా ఉన్నది కావలసిన వారు ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయగలరు. 9848038767, 9848876666



# వరద విలయంలో యేసు అనుచరుల సహాయం
































YESU ANUCHARULU Telugu Monthly
RNI No. APTEL/2000/01222

Posting every month at TMO, Nampally. TS




మీ ఆత్మీయ ఎదుగుదలకు మా YouTube ఛానల్ jfmbakthsingh ని SUBSCRIBE చేయండి

To,

PERIODICAL

Printed, Published and Owned by Rev.P. JOSHI, and Printed at M/s. Sai Tirumala Printers,
Published at H.No. 1-7-12, Flat, No. 203, Chippendale Apt, Hyderabad-500020, Telangana State.
Editor: Rev. P. JOSHI, RNI No. APTEL/2000/01222 Cell : 9848038767, 9848876666 @ 7660002421
vist us at our website : www.jfmjoshianna.org, e-mail us : prayer@jfmjoshianna.org.